CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 116 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ గురువారం 1 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE : 116 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA THU 1 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur










ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
CELEBRATING 11TH YEAR ANNIVERSARY

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 116 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కాకినాడ | గురువారం 1 జనవరి 2026 | వెల : 1/-రూ ॥
VOLUME :9 ISSUE : 116 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : KAKINADA | THU 1 JANUARY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## 2026 సంవత్సరానికి అట్టహాసంగా స్వాగతం పలికిన న్యూజిలాండ్...
# వెలిగిపోయిన స్కై టవర్

- మొదటగా 2026కి స్వాగతం పలికిన పసిఫిక్ దేశాలు
- న్యూజిలాండ్ ఆక్లాండ్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు
- వర్షం కురుస్తున్నా స్కై టవర్ నుంచి బాణసంచా కాల్పులు
- అందరికంటే ముందు కొత్త ఏడాదిని చూసిన కిరిబాటి దీవి
- న్యూజిలాండ్ నార్త్ ఐలాండ్‌లో పలుచోట్ల రద్దయిన వేడుకలు



వివరాలు 7లో..

## ఆలయాల్లో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తప్పవు

### ఆ మూడు ఘటనలపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వివరణ



- సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అధికారులకు దిశానిర్దేశం
- ద్రాక్షారామం శివలింగం ధ్వంసం కేసులో నిందితుడి అరెస్ట్
- నంద్యాల ఆలయంలో వెండి వస్తువుల మాయంపై విచారణాధికారి నియామకం
- సింహాచలంలో భక్తుడి పట్ల దురుసుగా ప్రవర్తించిన సిబ్బందిపై ఎఫ్‌ఐఆర్

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలోని దేవాలయాల్లో ఎలాంటి అక్రమాలు, అపచారాలు జరిగినా ఉపేక్షించేది లేదని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. ఆలయాల పవిత్రతకు భంగం కలిగించేలా ఎవరు ప్రవర్తించినా, వారు ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇటీవల రాష్ట్రంలోని ద్రాక్షారామం,

వివరాలు 7లో..



# లోకేశ్ మార్క్

### విద్య, ఐటీ, నైపుణ్యంలో ఏపీ దూకుడు

- రికార్డు సమయంలో 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ పూర్తి
- అమరావతిలో క్వాంటం వ్యాలీ, గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు అడుగులు
- రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షిస్తున్న ఐటీ శాఖ
- 4 లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ, 1.45 లక్షల మందికి ఉద్యోగాలు
- విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు.. కేంద్రం ప్రశంసలు
- అంతర్జాతీయంగా ఏపీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు

వివరాలు 7లో..

# "ఏ ఫర్ ఆంధ్రా"...
## 'మనీకంట్రోల్' ఇదే చెబుతోంది

- మనీకంట్రోల్ 2025 టెక్ అండ్ స్టార్టప్ గైడ్ విడుదల
- ఏ-జడ్ లిస్ట్‌లో 'ఏ' ఫర్ ఆంధ్రా అంటూ ఏపీకి ప్రత్యేక గుర్తింపు
- ఇండియాస్ న్యూ టెక్ డార్లింగ్ ఏపీనే అన్న మంత్రి నారా లోకేశ్
- రాష్ట్రంలో టెక్నాలజీ అభివృద్ధికి ఇది నిదర్శనమని ట్వీట్



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ రాష్ట్ర సాంకేతిక ప్రగతిపై హర్షం వ్యక్తం చేశారు. ప్రముఖ ఆర్థిక వార్తా సంస్థ మనీకంట్రోల్ విడుదల చేసిన '2025 టెక్ అండ్ స్టార్టప్ గైడ్'లో ఆంధ్రప్రదేశ్‌కు దక్కిన ప్రత్యేక గుర్తింపును ఆయన సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.

2025 సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, మనీకంట్రోల్ సంస్థ ఈ ఏడాది దేశంలోని టెక్నాలజీ, స్టార్టప్ రంగాల్లో చోటుచేసుకున్న పరిణామాలపై 'ఏ టు జడ్' (ూ-్గ) పేరుతో ఒక ప్రత్యేక నివేదికను రూపొందించింది. ఇందులో ఇంగ్లీష్ అక్షరమాల ప్రకారం ఒక్కో అక్షరానికి ఒక్కో ట్రెండ్‌ను లేదా అంశాన్ని జోడించారు. ఈ జాబితా 'ఏ' (ూ) అక్షరంతో మొదలవ్వగా.. దానికి 'ఏ ఫర్ ఆంధ్రా' (ూ టశీత ూఅఎ్ష్రతీఞ) అని నామకరణం చేయడం విశేషం.

దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ.. "2025 ఏ టు జడ్ జాబితా ఆంధ్రా పేరుతో మొదలైంది. భారతదేశపు నూతన టెక్ డార్లింగ్‌గా (×అఎఖ'ం అవష్ వఎ్ష్ర ఞతీశ్రీఱఅస్త్ర) ఆంధ్రా అవతరించింది. భవిష్యత్తును నడిపించే శక్తిగా రాష్ట్రం ఎదుగుతోంది" అని పేర్కొన్నారు. రాష్ట్రంలో మారుతున్న టెక్నాలజీ ముఖచిత్రానికి, పెరుగుతున్న స్టార్టప్ ఎకోసిస్టమ్‌కు ఇది నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు.

దేశీయ టెక్నాలజీ రంగంలో ఆంధ్రప్రదేశ్ కీలక శక్తిగా మారుతోందని, పెట్టుబడులకు, ఆవిష్కరణలకు రాష్ట్రం కేంద్ర బిందువుగా నిలుస్తోందని మనీకంట్రోల్ కథనం పేర్కొన్నట్లు సమాచారం. ఈ గుర్తింపు పట్ల ఐటీ వర్గాల నుంచి కూడా సానుకూల స్పందన వస్తోంది.

## ప్రపంచంలోనే అందరికంటే ముందుగా 2026కు స్వాగతం పలికిన కిరిబాటి

- కిరిబాటిలో గ్రాండ్‌గా 2026కు వెల్కమ్
- పసిఫిక్ దేశమైన కిరిబాటిలో మొదలైన న్యూ ఇయర్ వేడుకలు
- కిరితిమతి దీవికే క్రిస్మస్ ఐలాండ్ అని పేరు
- కిరితిమతిలో అడుగుపెట్టిన 2026




వివరాలు 7లో..




ఈ కొత్త సంవత్సరం మీ కలలన్నింటినీ నిజం చేయాలని కోరుకుంటూ... మీకు మీ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు 2026
Happy New Year 2026

### ఒకే లాంచర్ నుంచి రెండు 'ప్రళయ్' క్షిపణులు...
## ప్రయోగం విజయవంతం

- భారత్ అమ్ములపొదిలో మరో అస్త్రం 'ప్రళయ్'
- వరుసగా రెండు మిస్సైల్స్ పరీక్ష విజయవంతం
- 150 నుంచి 500 కిలోమీటర్ల లక్ష్యాలను ఛేదించే సత్తా
- డీఆర్డీవో శాస్త్రవేత్తలను అభినందించిన రాజ్‌నాథ్ సింగ్
- త్వరలోనే సైన్యంలో చేరనున్న ప్రళయ్ క్షిపణులు



వివరాలు 7లో..



## 2025లో ఏసీబీ దూకుడు
### 199 కేసులు, 273 మంది అరెస్ట్

- 2025లో తెలంగాణ ఏసీబీ 199 అవినీతి కేసులు నమోదు
- మొత్తం 273 మంది అరెస్ట్, వీరిలో 176 మంది ప్రభుత్వ ఉద్యోగులు
- అక్రమాస్తుల కేసుల్లో రూ. 96.13 కోట్ల విలువైన ఆస్తుల గుర్తింపు
- ఫిర్యాదుల కోసం క్యూఆర్ కోడ్ ఆధారిత వ్యవస్థను ప్రారంభించిన ఏసీబీ
- ఏడాది మొత్తం మీద 157 ట్రాప్ కేసులు నమోదు

వివరాలు 7లో..

# ఏపీలో ముందస్తు పింఛన్ల పండగ..

### శ్రీకాకుళంలో 9 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల బకాయిలు అందజేత

- నూతన సంవత్సరం సందర్భంగా ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీ
- రాష్ట్రవ్యాప్తంగా 63.12 లక్షల మందికి రూ.2,743 కోట్లు విడుదల
- శ్రీకాకుళం జిల్లాలో 9 మందికి రూ.18 లక్షల బకాయిలు అందజేసిన మంత్రి అచ్చెన్న
- పింఛనుదారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు

పెన్ పవర్ డెస్క్:ఏపీలో నూతన సంవత్సర కానుకగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఇవాళ పండుగ వాతావరణంలో జరిగింది. సాధారణంగా ప్రతినెలా ఒకటో తేదీన జరిగే ఈ కార్యక్రమం.. రేపు (జనవరి 1వ తేదీ) సెలవు దినం కావడంతో ఒక రోజు ముందుగానే నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉదయం నుంచే వాలంటీర్లు, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి నగదు పంపిణీ చేయగా, మధ్యాహ్నం 12 గంటల సమయానికి రికార్డు స్థాయిలో 87 శాతం పంపిణీ పూర్తయింది. ఈ నెలలో మొత్తం 63.12 లక్షల మంది లబ్ధిదారుల

వివరాలు 7లో..



# ఉక్రెయిన్‌లో బఫర్ జోన్ విస్తరించండి

- ఉక్రెయిన్‌పై కీలక నిర్ణయం తీసుకున్న పుతిన్
- భద్రతా బఫర్ జోన్ విస్తరించే దిశగా ఆదేశాలుమ
- ముందుకు సాగుతున్న రష్యా బలగాలు



పెన్ పవర్ డెస్క్:కొన్ని రోజులుగా ఉక్రెయిన్‌పై భారీ దాడులు చేస్తున్న రష్యా... తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఉక్రెయిన్ కు చెందిన మరింత భూభాగాన్ని ఆక్రమించుకునే దిశగా అడుగులు వేస్తోంది.

వివరాలు 7లో..




# పెన్ పవర్
## ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు


# ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే ప్రత్యేక జిల్లా ఏర్పాటు

- రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ప్రారంభం
- లాంఛనంగా ప్రారంభమైన జిల్లా కలెక్టరేట్ పోలీస్ కార్యాలయాలు
- ఇంచార్జ్ అధికారులుగా అల్లూరి జిల్లా అధికారులే

**రంపచోడవరం, పెన్ పవర్ డిసెంబర్ 31 :–** ఏజెన్సీలోని ప్రజలకు వివిధ రకాలైన ప్రభుత్వ సేవలు అందించే విధంగా పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రముగా ప్రత్యేక జిల్లా ప్రజల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్లో పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రముగా జిల్లా కలెక్టర్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి రంపచోడవరం శాసనసభ్యులు,లెజిస్టేటివ్ చైర్మన్ మిరియాల శిరీష దేవి,రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్.బొజ్జిరెడ్డి, రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బి. శ్రీనివాసరావు,అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ పోలవరం జిల్లా రంపచోడవరం నూతన ఇన్చార్జి కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ ,రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ గొర్లె సునీత, మైనార్టీ బోర్డ్ డైరెక్టర్ షేక్ సుభాని ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రంగా నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. పోలవరం జిల్లా రంపచోడవరం నూతన జిల్లా కలెక్టర్, నూతన జాయింట్ కలెక్టర్ యూత్ ట్రైనింగ్ సెంటర్లోని చాంబర్ లలో ముఖ్య అతిథులు ఎస్టి కమిషన్ చైర్మన్ యస్. బొజ్జిరెడ్డి,రంపచోడవరం శాసనసభ్యులు,లెజిస్టేటివ్ చైర్మన్ మిరియాల శిరీషదేవి, రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బి. శ్రీనివాసరావు,రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్, ఎస్టీ కమిషన్ మెంబర్ గొర్లె సునీత జిల్లా కలెక్టర్ వారికి, జాయింట్ కలెక్టర్ ఆహ్వానించి వారి వారి చాంబర్లలలో రిబ్బన్ కట్ చేసి కూర్చోబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, పోలవరం జిల్లా రంపచోడవరం నూతన ఇన్చార్జి కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీలో వెనుకబడిన ప్రాంతముగా రంపచోడవరం నియోజకవర్గం గుర్తించి 12 మండలాలకు సంబంధించిన ఈ ప్రాంత గిరిజన ప్రజలకు వివిధ రకాలైన సేవలు సకాలంలో అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పోలవరం జిల్లా రంపచోడవరం నూతన జిల్లా కేంద్రముగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రంపచోడవరం చింతూరు డివిజన్లలోని గిరిజనులు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరుకు రావాలంటే సుమారు 250 కిలోమీటర్ల దూరం ప్రయాణించి ప్రజలు రావాలంటే చాలా ఇబ్బందులు పడేవారిని ఇకనుండి రంపచోడవరం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వివిధ రకాలైన సేవలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గిరిజనులకు మెరుగైన సేవలందించే విధంగా ఈ ప్రత్యేక జిల్లా రాష్ట్ర ప్రభుత్వశీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నూతన జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయం వై టి సి, పీఎంఆర్సి నుండి సేవలందించే విధంగా ఈ రెండు భవనాలను ప్రస్తుతం ఉపయోగించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాలు యధావిధిగా పనిచేస్తాయని ఆయన తెలిపారు. ఏజెన్సీ లోని మారుమూల గ్రామాల గిరిజనులకు వివిధ రకాలైన సేవలు అందించే విధంగా కొత్తగా ఏర్పాటైన గుర్తేడు మండలాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వివిధ ప్రజా సంఘాలు, వివిధ పార్టీల ప్రతినిధులు, వివిధ గిరిజన సంఘాలు పోరాట ఫలితమే రంపచోడవరం నూతన జిల్లా కలెక్టరేట్ ఏర్పడిందని ఆయన తెలిపారు. అడవి తల్లి బాట కార్యక్రమానికి ఈ ప్రాంత గిరిజనులకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 1000 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పీఎం జన్మన్ పథకం ద్వారా పివిటిజి అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో 1570 సెల్ టవర్లు మంజూరు చేయడం జరిగిందని జులై నెల కల్లా పూర్తి నెట్వర్క్ సేవలు అందుతాయని ఆయన తెలిపారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ యస్. బొజ్జి రెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజనుల బాధలు గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రముగా నూతన జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు లింక్ రోడ్లు, మారుమూల గ్రామాలకు రహదారులు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన బాధితులు కొంతమందికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే స్పందించి పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన బాధితులు అందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అర్హులైన వారందరికీ మంజూరు చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో నీ ప్రజలకు ప్రభుత్వం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని అదేవిధంగా ప్రతి గ్రామంలో త్రాగునీరు అందించాలని ఆయన తెలిపారు. పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రముగా ఏర్పాటైన జిల్లాను ఈ ప్రాంత ప్రజలందరం కలిసి అభివృద్ధి చేసుకునే బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. రంపచోడవరం శాసనసభ్యులు, లెజిస్టేటివ్ చైర్మన్ మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ ఈరోజు చరిత్రలో గుర్తుపెట్టుకునే రోజని ఆమె అన్నారు . ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట అయిన తర్వాత రంపచోడవరం జిల్లా ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు తెలపగా 2025 సంవత్సరంలోనే పోలవరం జిల్లా రంపచోడవరం నూతన జిల్లా ఏర్పాటు చేయడం ప్రపంచంలోనే ఇది గొప్ప చరిత్రని ఆమె అన్నారు. దేశంలోని ఒక నియోజకవర్గానికి ఒక జిల్లా ఏర్పాటు చేయడం ఇదే మొదటి సారి అని ఆమె అన్నారు. మన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ రంపచోడవరం జిల్లా ఏర్పాటు కొరకు ఎంతగానో కృషి చేశారని అందుకు నా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆమె అన్నారు. నూతన జిల్లాకు పక్కా భవనాలు ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. నూతన జిల్లా ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు వివిధ రకాలైన ప్రభుత్వ సేవలు అందించే విధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది ఈ జిల్లా కేంద్రం నుండి విధులు నిర్వహిస్తారని ఆమె తెలిపారు. రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆదివాసులకు అభివృద్ధి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రముగా కొత్త జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు వివిధ రకాలైన ప్రభుత్వ పథకాలు, వివిధ రకాలైన ప్రభుత్వ సేవలు ఈ నూతన జిల్లా కలెక్టర్



కార్యాలయం ద్వారా ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ ప్రాంత ప్రజలు నూతన జిల్లా అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి ఈ ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. రంపచోడవరం, చింతూరు డివిజనులకు ఈ జిల్లా కేంద్రం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని ఆమె అన్నారు. ప్రస్తుతం ఏఎస్ఆర్ జిల్లాకు ఈ ప్రాంత ప్రజల సమస్యలు తెలిపేందుకు చాలా ప్రయాసపడి వస్తున్నారని ఇకనుండి రంపచోడవరం కలెక్టర్ కార్యాలయంలో వివిధ రకాలైన సమస్యలు తెలియపరుచుకునే విధంగా ఈ నూతన జిల్లా ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. పోలవరం ముంపు బాధితుల ఆర్ అండ్ ఆర్ సమస్యలు ఇకనుండి ఈ జిల్లా కేంద్రంలోని తెలియజేసుకోవచ్చని ఆమె అన్నారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కారం కొరకు ఒక ప్లాన్ ప్రకారం సమస్యలు పరిష్కరించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఈ ప్రాంత గిరిజనుల విన్నపాలను పూర్తిస్థాయిలో పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం పోలవరం జిల్లా రంపచోడవరం నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అతికొద్ది పాటి సమయంలోనే ప్రభుత్వ ఉత్తర్వులను పాటించి నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏర్పాట్లను చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సుమారు రెండు నెలల్లో గెజిట్ పబ్లికేషన్ రావటం మరికొన్ని కొద్ది రోజుల్లోనే నూతన కొత్త జిల్లా ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. ఈ నూతన కొత్త జిల్లా ఏర్పాటు చేయడం వలన ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని. ఈ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కారానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ ప్రాంత ప్రజలందరూ కలిసి నూతన కలెక్టర్ కార్యాలయాన్ని ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటున అందించాలని ఆయన అన్నారు. మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబు రమేష్, వంతల రాజేశ్వరి, గిరిజన సంఘ నాయకులు కంగల శ్రీనివాసరావు, వెదుళ్ళ లచ్చిరెడ్డి ఈ ప్రాంత గిరిజనులకు అభివృద్ధి చేయాలని, పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సెటిల్ చేయాలని, మారుమూల గ్రామాలకు రోడ్లు లింకు రోడ్లు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా రోడ్లకు సంబంధించిన ఫారెస్ట్ క్లియరెన్స్ లు మంజూరు చేయాలని ఈప్రాంత గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ ప్రాంతలో గిరిజన చట్టాలు పక్కాగా అమలు చేయాలని తెలియజేయడం జరిగింది. ముందుగా ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికి జ్యోతి ప్రజ్వలన చేసి ముందుగా కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు ప్రారంభించారు.నూతన జిల్లా ఏర్పాటు అయిన సందర్భంగా ముఖ్య అతిథులకు సాలువాలు కప్పి బొకేలిచ్చి సన్మాన కార్యక్రమం వివిధ గిరిజన సంఘాలు ప్రతినిధులు చేయడం జరిగింది. అదేవిధంగా డిఎడ్ కళాశాల విద్యార్థులతో దింసా నృత్యం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. అంబేద్కర్,జడ్పిటిసి సభ్యురాలు పండ.వెంకటలక్ష్మి, బేబీ రత్నం అచ్యుత, సర్పంచ్ మంగ బోజ్జయ్య, మండల ఉపాధ్యక్షులు కే బాలకృష్ణ, కూటమి నాయకులు పి శ్రీనివాసరావు, కే.లక్ష్మి, ఎంపీటీసీ వి.లక్ష్మి, సర్పంచ్ చేదల.దేవి ఏపీ ఓ జనరల్ డివిన్వి రమణ, ఏ డి ఎం & హెచ్ ఓ పి. సరిత, ఈ ఈ ఐ శ్రీనివాసరావు, తాసిల్దార్ పీ బాలాజీ, ఎంపీడీవో ప్రసాద్, ఏఒ. కే.లక్ష్మణ్, పీహెచ్ఓ దేవదానం, డిప్యూటీ తాసిల్దారులు స్వామి, శివ, రవీంద్ర, వివిధ వివిధ గిరిజన సంఘ నాయకులు, అడబాల బాపిరాజు, మాజీ సర్పంచ్ వై. నిరంజనీదేవి,వివిధ పార్టీలకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మన్యం చరిత్రలో చెరగని ముద్ర,
# ముఖ్యమంత్రి చంద్రబాబుది



పోలవరం జిల్లా ఏర్పాటు పై ఆదివాసులు హర్షం

ఎమ్మెల్యే శిరీషదేవి ఆధ్వర్యంలో పాలాభిషేకం

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, డిసెంబర్ 31:** మన్యవాసుల చరిత్రలో చెరగని ముద్రగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉంటారని కూటమి సర్కార్ కి కృతజ్ఞతగా ఉంటామని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. రంపచోడవరం ఎన్టీఆర్ కూడలిలో బుధవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద పోలవరం జిల్లా ఏర్పాటు చేసినందుకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కూటమి సర్కార్ పేరుతో కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ హర్షం వ్యక్తం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె కూటమి సర్కార్ ఇచ్చిన హామీలు నెరవేర్చే క్రమంలో రాజీ లేకుండా సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మాట ఇచ్చి నెరవేర్చే వ్యక్తి అన్నారు. ఆయన చరిత్రలో ఒక సువర్ణధ్యాయం ఉంటారన్నారు. రంపచోడవరం నియోజకవర్గం ప్రజల పాలిట దేవుడుగా ఉంటారని కొనియాడారు. మన్యం చరిత్రలో ఆయన చేసే సంస్కరణలు ఎప్పటికి మర్చిపోలేని విధంగా ప్రయోజనకారిగా ఉంటాయన్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. కూటమి సర్కార్ కి మన్యవాసులు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చిన్నం బాబూరమేష్, సీతంశెట్టి వెంకటేశ్వరరావు, వంతల రాజేశ్వరి,నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస యాదవ్, రాష్ట్ర ఎస్టీకమిషన్ డైరెక్టర్ గొర్లె సునీత, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభాని, డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, చైర్మన్ లోతా లక్ష్మణరావు,మండలపార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడబాల బాపిరాజు,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి, జనసేన నాయకులు కుర్ల రాజశేఖర్ రెడ్డి, పాపోలు శ్రీనివాస రావు, నియోజకవర్గం ఎస్టీ విభాగం అధ్యక్షులు పండా చెల్లన్న దొర, సీతపల్లి దేవస్థానం డైరెక్టర్ సిద్ధా వెంకన్న దొర,ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు షేక్ చోటు, మాజీ సర్పంచ్ నిరంజని దేవి, బీసీ విభాగం నాయకులు ఎంపీటీసీ కరక వెంకటరమణ, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగలప్రభ, రైతు విభాగం నాయకులు కసిరెడ్డి రాంబాబు, కంగల పోశమ్మ, మండలపార్టీ అధ్యక్షులు పుల్లయ్య,భాస్కర రావు,రమణారెడ్డి, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు వెదుళ్ల లచ్చిరెడ్డి, గొర్లె చిన నారాయణ, ఉద్యోగ సంఘాల నేతలు బోండ్ల వర ప్రసాద్, ఎల్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ఒక్కరోజు ముందుగా పింఛన్లు పంపిణీ.

-మాజీ జెడ్పిటిసి ముత్యాలరామారావు

**వి.ఆర్.పురం పెన్.పవర్.డిసెంబర్.31** రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న పెన్షన్ పథకం పేదల జీవితాల్లో నిత్య భరోసాగా నిలుస్తుందని,మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు,జనసేన పార్టీ మండలఅధ్యక్షులు ములకాల సాయికృష్ణ,తెలిపారు. ఈసందర్భంగా మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు,మాట్లాడుతూ ఒకరోజు ముందుగానే పింఛన్లు అందజేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ప్రతీ నెల మొదటి తారీకున పేద ప్రజలకు పింఛన్లు పంపిణీ కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నా యని,కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ



మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు,జనసేన పార్టీ మండలకార్యదర్శి,శ్రీరామగిరి దేవస్థాన కమిటీ వైస్ చైర్మన్ బాగుల అంజనరావు,వడ్డిగూడెం శివాలయ కమిటీ చైర్మన్ బొర్రా ఆదినారాయణ,ముత్యాల చంద్రశేఖర్,ఎస్సి సెల్ అధ్యక్షులుఅచ్చిరాజు,జనసేన పార్టీ మండల సహాయ కార్యదర్శి ముంజపు శ్రీరామ్,ముత్యాల చక్రపాణి,సచివాలయ సిబ్బంది.డిజిటల్ అసిస్టెంట్ బలరాం,వెల్ఫేర్ అసిస్టెంట్, గౌతమి లబ్ధిదారులుతదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దుర్గేష్ ని కలిసిన జనసేన నేతలు

**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 31.** రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేషను నియోజకవర్గానికి చెందిన జనసేన నేతలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డి గర్ల సువర్ణ రాజు నేతృత్వంలో జనసైనికులు మంత్రి ని కలిసి పలు విషయాలపై చర్చించారు. నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు సువర్ణ రాజు తెలిపారు. అయితే గోపాలపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ అభివృద్ధికి నాయకులంతా కష్టించి పనిచేయాలని మంత్రి తెలిపారు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల లోపు పార్టీని బలోపేతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. అనంతరం నిడదవోలు మండలం రావిపాడు లో పంపిణీ చేసిన పింఛన్ల కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లజర్ల మండల జనసేన పార్టీ అధ్యక్షులు చోడ సాని బాపిరాజు,



కార్యదర్శి కొత్తపల్లి హరిబాబు, గుండా బత్తుల వరుణ్ కుమార్, తలంశెట్టి శ్రీనివాస్ కొటారి అనిరుద్, కొత్తపల్లి వంశీకృష్ణ, బిజెపి నాయకులు తలంశెట్టి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# శ్రీదేవి పుంత రోడ్డుకు శంకుస్థాపన

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 31.**జువ్వలపాలెం,శ్రీదేవి పుంత, దర్శిపర్రు రోడ్డుకు 49 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, బీటి రోడ్డు నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ బుధవారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. పాలూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రోడ్డు నిర్మాణం నాణ్యత అంశాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా పుల్లబాబి మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీనివాస్ ప్రజా సమస్యల పట్ల తక్షణమే స్పందించి పరిష్కారం చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి ఈతకోట తాతాజీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు బొలిశెట్టి శ్రీనివాస్ చేస్తున్నారని గిట్టనివారు అభివృద్ధిని ఓర్వలేక అనేక మాటలు మాట్లాడుతున్నారు. అది సరికాదని బొలిశెట్టి శ్రీనివాస్ చేస్తున్న కృషిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తో పాటు పాలూరి వెంకటేశ్వరరావు, పాలూరి బోరయ్య, చల్లారెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు



## పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి ,పెన్ పవర్ ,డిసెంబర్ 31;**
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఒకరోజు ముందుగానే సామాజిక పెన్షన్లు అందజేయటం ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. బుధవారం బర్రింకలపాడు లో పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని ఆనందంగా స్వాగతించేందుకు ప్రభుత్వం తీసుకున్న ముందస్తు నిర్ణయంతో లబ్ధిదారులు హర్ష వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడు కట్టుబడి ఉందని అన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు అర్హులైన లబ్ధిదారులకు సమయానికి పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు .కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ టి ఎఫ్ 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ.




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 31.**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏపీ టి ఎఫ్ 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ గౌరవ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదగా క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. వారితోపాటుగా జిల్లా ప్రధాన కార్యదర్శి బివి నారాయణ , లంక రాజు, రూరల్ ప్రెసిడెంట్ సెక్రటరీ నాగరాజు శ్రీనివాస్ టౌన్ అధ్యక్షులు సెక్రటరీలుపాలూరి వెంకటేశ్వరరావు, పై బోయిన వెంకటరామయ్య,కూటమి నాయకులు పాల్గొన్నారు

## ఒక్క రోజు ముందుగా పింఛన్లు పంపిణీ.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 31.**ఒకరోజు ముందుగానే పింఛన్ అందజేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర
ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ప్రతీ నెల మొదటి తారీకున పేద ప్రజలకు పింఛన్ పంపిణీ కార్యక్రమం.. సజావుగా సాగుతుందో లేదో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని.. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని.. స్థానిక నాయకులను ఆదేశించడంతో
తాడేపల్లిగూడెం పట్టణంలో.. ఉదయాన్నే స్థానిక 17,19వ వార్డులలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో పాటు పాల్గొని.. పెన్షన్లు పంపిణీ చేసి
పింఛనుదారులను, పంపిణీ చేసే సచివాలయ సిబ్బందిని కూడా ఎటువంటి ఇబ్బందులు ఉన్నా సరే తనకు తెలియజేయాలని
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ అన్నారు.. వీరితోపాటుగా.. 17వ వార్డు,19వ వార్డు సచివాలయ సిబ్బంది నీలా కుమారి,తదితరులు పాల్గొన్నారు

## వీరుడిలా విష సర్పముతో పోరాడి వీర మరణం పొందిన సునకం ..



**అడ్డతీగల, పెన్ పవర్, డిసెంబర్ 31 :** అడ్డతీగల మండలం, పింజరుకొండ గ్రామంలో పేరెంటి. నరసింహమూర్తి చేను మకంలో ఆవులు, గొర్రెలు, మేకలు పెంచుతూ జీవనం కొనసాగిస్తున్నారు. బుధవారం ఉదయం సుమారుగా తొమ్మిది అడుగులు ఉన్న గిరినాగు తన ఇంటి లోపలికి ప్రవేశిస్తుండగా, తన పెంపుడు జంతువు (శునకం ) చూసి గిరినాగు పై దాడి చేసి గిరినాగును చంపేసింది. తరువాత రెండు గంటల వ్యవధిలో తన పెంపుడు శునకం కూడా పాము కాటుకు గురై చనిపోయిందని ఇంటి యజమాని పేరెంటి. నరసింహమూర్తి తెలిపారు. గతంలో ఇలాంటి సందర్భాల్లో ఇటువంటి విష సర్పాలను తన పెంపుడు శు నకం చంపివేసిందని తెలిపారు. గతంలో ఇటువంటి సంఘటనలు జరిగినప్పటికీ ఈసారి తన పెంపుడు శునకం కూడా చనిపోవడంతో ఇంటి సభ్యులందరూ శోకసముద్రంలో మునిగిపోయారు . పింజరకొండ గ్రామానికి సుమారుగా ఒక కిలోమీటర్ దూరంలో విద్యుత్ సరఫరా లేని ప్రదేశంలో ఐదు కుటుంబాలు నివసిస్తున్నాము అని, విష సర్పాలు తరచూ వస్తూ ఉంటాయని విద్యుత్ సరఫరా లేకపోవడంతో భయంతో జీవిస్తున్నామని అక్కడ నివసిస్తున్న కుటుంబ సభ్యులు తెలిపారు. అధికారులు కొత్తగా విద్యుత్ సరఫరాను ఇవ్వవలసిందిగా కోరుచున్నాము. విద్యుత్ సరఫరా అక్కడికి రాలేక పోతే కనీసం ఇటీవల కాలంలో ప్రధానమంత్రి సూర్య గర్ పథకంలో సోలార్ విద్యుత్ ఇప్పించవలసిందిగా అధికారులను కోరుచున్నారు

## అధికార పక్షంలో రప్పా రప్పా అని అంటే వైసిపి వాళ్ళు తిరగగలరా?




- రూరల్ నియోజకవర్గంలో
- రూ. 70కోట్లతో పనులు
- సీఎం సహాయ నిధి నుంచి రూ 3 కోట్ల సాయం
- ఏప్రిల్ నెలలో కార్పొరేషన్ ఎన్నికలు
- మీడియా సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ డిసెంబర్,31**
కూటమి అధికారంలోకి వచ్చేసరికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోకపోయినప్పటికీ అభివృద్ధి , సంక్షేమాన్ని కొనసాగిస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు.
గత వైసిపి హయాంలో లక్షల కోట్ల అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి, అభివృద్ధిని పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. బుధవారం గోరంట్ల తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ . జగన్ హయాంలో 8లక్షల కోట్ల రూపాయల అప్పు తెచ్చి కూడా అభివృద్ధి గాలికొదిలేశారని ఆయన విమర్శించారు.
చంద్రబాబు , లోకేష్ పెట్టుబడులను ఆకర్షిస్తున్నారని ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి చూస్తున్నారని గోరంట్ల అన్నారు. . తన నియోజక వర్గంలో రూ 70కోట్ల పనులు జరుగుతున్నాయని, సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ 3కోట్లు తీసుకొచ్చామని ఆయన తెలిపారు. బుధవారం 30మందికి రూ.20 లక్షల పైగా చెక్కులు అందించామని గోరంట్ల తెలిపారు. పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంటే వైసిపి దుష్ప్రచారం చేయడం దారుణమన్నారు. జగన్ బెదిరింపులతో పెట్టుబడిదారులు, పరిశ్రమలు రాష్ట్రం నుండి పారిపోయాయని, కేసులుతో అందరినీ వేధించారన్నారు. 175 సీట్లు గెలుస్తానని 11 సీట్లకు ఎందుకు పడిపోయామని జగన్ చేసుకోవాలన్నారు. పోలవరం, అమరావతిని భ్రష్టు పట్టించి ఆస్తులు కొల్లగొట్టారని గోరంట్ల విమర్శించారు. అధికారం లేకున్నా ఆగడాలు ఆగలేదని, రప్పా రప్పా అని కత్తులు పట్టించి, భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని గోరంట్ల ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్న తాము రప్పా రప్పా అంటే వైసీపీ వారు రోడ్లపై తిరగగలరా అని గోరంట్ల ప్రశ్నించారు. మళ్ళీ వచ్చేస్తాం అని జగన్ గోరంట్ల పేర్కొంటూ జగన్ మళ్ళీ రానేరాడని, కూటమి కలిసికట్టుగా జగన్ ను అధికారంలోకి రాకుండా అడ్డుకుం టుందని అన్నారు. జగన్ జైలు పక్షి, బెయిల్ పక్షి అని, జగన్ వెళ్ళేది జైలుకే అని ఆయన వ్యాఖ్యానించారు.
కార్పొరేషన్ ఎన్నికలు ఏప్రిల్ నెలలో జరిగే అవకాశం ఉందని ,గ్రామాలను విలీనం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామాల్లో సరైన రోడ్లు, మౌలిక వసతులు లేవని ఆయన గుర్తుచేసారు. స్థానిక సంస్థలతో పాటు కార్పొరేషన్ కి ఎన్నికలు జరిపించడానికి కసరత్తు జరుగుతుందన్నారు. పుష్కరాల కోసం సిటీ, రూరల్ నియోజకవర్గాల్లో శాశ్వత అభివృద్ధి పనులు జరగాలని గోరంట్ల చెప్పారు. పుష్కరాలకు కూడా కేంద్ర సహకారం అవసరం అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఏ.ఎం.సీ చైర్మన్ మార్ని వాసుదేవ్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్స్యేటి ప్రసాద్, కడియం మండలం తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, రాష్ట్ర కుమ్మరి శాలివాహన సంఘం డైరెక్టర్లు పండురి అప్పారావు, దాలిపర్తి వేమన, తలారి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి న భక్తఅంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు.

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 31.**ముక్కోటి ఏకాదశి పవిత్రతను తాడేపల్లిగూడెం మండలం అరుగోలను లో చెరువు గట్టు ఎన్ డి కె బ్రదర్స్ నూకల బుల్లియ్య అధ్యరయం లో ఉన్న శ్రీ సువర్ణ లదేవి సమేత ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి మంగళవారం రావటం తో ఉదయం నుండి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. స్వామి వారికి ఎన్ వి ఆర్ హాస్పిటల్ పడాల మధు డా శ్రీమతి దుర్గ దంపతులచే తమలపాకుల పూజ, స్వామి వారికి వివిధ రకాల పండ్ల రసాలు లతో, పంచఅమృతల పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులకు పాల్గొన్నీ తీర్ధ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం నూకల బుల్లియ్య ఎన్ వి ఆర్ ఎమర్జెన్సీ హాస్పిటల్ మధు డా. దుర్గ సౌజన్యశీ తో హైదరాబాద్ వారి జబర్దస్త్ టీం వారి హైపర్ అది రేజింగ్ రాజు, దుర్గారావు, శాంతకుమారి లచే



వినోద కార్యక్రమలు నిర్వహించారు. అనంతరం జబర్దస్త్ టీమ్ కి ఎన్ డి కె బ్రదర్స్ చే సన్మానించారు.

## వై రామవరంలో పోలవరం జిల్లా కార్యాలయం ప్రారంభం




**వై రామవరం, పెన్ పవర్,డిసెంబర్ 31:** మండల కేంద్రమైన వైరామవరంలో నేడు పోలవరం జిల్లా కార్యాలయం ప్రారంభించడం జరుగుతుందని ఎంపీడీవో కే. బాపన్న దొర తెలిపారు.
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం 11 గంటలకు వై రామవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ చే ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులందరూ హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

## నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

- తాడేపల్లిగూడెం డీఎస్పీ ధర్మవరపు విశ్వనాథ్ సూచనలు



**పెన్ పవర్, తాడేపల్లిగూడెం, డిసెంబర్ 31 :**తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ పరిధిలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు జాగ్రత్తగా, శాంతియుతంగా జరుపుకోవాలని తాడేపల్లిగూడెం డీఎస్పీ ధర్మవరపు విశ్వనాథ్ సూచించారు. నూతన సంవత్సర సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు.
డిసెంబర్ 31 రాత్రి 11 గంటల వరకు మాత్రమే వాహనాల అనుమతి ఉంటుందని, ఆ తర్వాత ప్రధాన కూడళ్లలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు. తాడేపల్లిగూడెంలో 10, తణుకులో 10 చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.
మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే రూ.2 లక్షల వరకు జరిమానా లేదా రెండు సంవత్సరాల జైలు శిక్ష పడే అవకాశం ఉందని స్పష్టం చేశారు.
రోడ్లపై కేకులు కట్ చేయడం, బాణాసంచా కాల్చడం పూర్తిగా నిషేధమని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన సమయాల్లో మాత్రమే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సూచించారు. రేస్ డ్రైవింగ్, బైక్ రేస్‌లు నిర్వహిస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.
ప్రధాన కూడళ్లలో డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశామని, ప్రజలు పోలీసు శాఖకు సహకరించి నూతన సంవత్సరాన్ని సురక్షితంగా జరుపుకోవాలని డీఎస్పీ ధర్మవరపు విశ్వనాథ్ కోరారు.

## మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు జన్మదిన వేడుకలు



**పెన్ పవర్ ఉంగుటూరు నవంబర్ 31:**వందమంది వృద్ధులకు దుస్తుల పంపిణీ రక్తదాన శిబిరం నిర్వహణ
ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసు బాబు) జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉంగుటూరు మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.
నియోజకవర్గ కేంద్రం ఉంగుటూరులో వెలుగు సంస్థ ఆధ్వర్యంలో, ఎంపీటీసీ సభ్యుడు డాక్టర్ పెనుగొండ బాలకృష్ణ సౌజన్యంతో 100 మంది వృద్ధులకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 31 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.
అదేవిధంగా వెలుగు సంస్థ ద్వారా సంచార మంచినీటి ట్యాంకుకు మరమ్మతులు చేసి ఆధునీకరించి గ్రామానికి అంకితం చేశారు. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా వాసు బాబు సోదరుడు చిన్నబాబు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ మరడ మంగారావు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జడ్పిటిసి సభ్యురాలు కోరిపల్లి జయలక్ష్మి, సొసైటీ మాజీ చైర్మన్ పాపారావు బాబ్జీ, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, ఎంపీటీసీల చాంబర్ నాగరాజు, మండలంలోని వైకాపా ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అట్టహాసంగా తమ నాయకుడు వాసు బాబు జన్మదిన వేడుకలను నిర్వహించారు.

## నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,డిసెంబర్ 31;**నూతన సంవత్సరం 2026 ను పురస్కరించుకొని పోలవరం నియోజకవర్గ ప్రజలకు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ 2026 సంవత్సరం ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, కొత్త అవకాశాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా అనేక సంస్కరణాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు.
ముఖ్యంగా పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు
పోలవరం నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, విద్యా,వైద్య రంగాల బలోపేతం దిశగా ఇప్పటికే పలు కీలక కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. ప్రజల సహకారంతో మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.
అలాగే పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని సూచించారు.
ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా నిరంతరం అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తన రాజకీయ జీవన లక్ష్యమని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. నియోజకవర్గానికి అభివృద్ధి, శాంతి, సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ధవలేశ్వరం లో గంజాయి అక్రమ



ఇద్దరు నిందితులను అరెస్ట్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ డిసెంబర్ 31:**ధవలేశ్వరం లో గంజాయి అక్రమ రవాణా ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసామని ధవలేశ్వరం సిఐ టి గణేష్ తెలిపారు . గ్రామంలోని లేవట్ ఒక ప్లాస్టిక్ బాగ్ లో 21 కేజీల గంజాయిని వైజాగ్ ఏజెన్సీ ఏరియా నుండి కొనుక్కొని తెచ్చుకుని రాజమండ్రిలో ఎక్కువ రేటుకు అమ్ముకుంటున్నట్లు వారు చెప్పారన్నారు. గంజాయి ని సీజ్ చేసి ముద్దాయిలును అరెస్ట్ చేసి ధవళేశ్వరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ధవళేశ్వరం టిడ్కో గృహాల్లో నివాసం ఉంటున్న విడదవోలు సూర్య గాంధీ అలియాస్ (-28 )సం.లు అదేమ్మ దిబ్బ కు చెందిన గోలగాని బంగారు తిమ్మరాజు అలియాస్ రాజు, శివ కేశవ, వయస్సు -25 లను అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. స్వాదిన పర్చుకున్న 21 కేజీల గంజాయి విలువ సుమారు పది లక్షల రూపాయలు ఉంటుందన్నారు. మొదట ముద్దాయి విడదవోలు సూర్య గాంధీ అను అతని పై గతంలో 6 క్రిమినల్ కేసులు పలు పోలీస్ స్టేషన్ లో ఉన్నాయిని, మండపేట పోలీస్ స్టేషన్ రౌడి షీట్ ఉందన్నారు.

రెండవ ముద్దాయి గోలగాని బంగారు తిమ్మరాజు రాజు అను అతని పై గతంలో 5 క్రిమినల్ కేసులు పలు పోలీస్ స్టేషన్ లో ఉన్నాయిని, రాజమహేంద్రవరం 3 పోలీస్ స్టేషన్ లో రౌడి షీట్ ఉందన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి డి. నరసింహ కిశోర్ పై కేసులో గంజాయిని ముద్దాయిలను పట్టుకోవడంలో నైపుణ్యం ప్రదర్శించిన సౌత్ జోన్ శ్రీమతి భవ్య కిషోర్, గణేష్, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, ధవళేశ్వరం, . హరి బాబు సబ్ ఇన్స్పెక్టర్ క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీను, కానిస్టేబుల్ లక్ష్మణ్, ప్రసాద్ ని ప్రత్యేకంగా అభినందించినారు.

మత్తు పదార్థాలను తాగడం గానీ, రవాణా చేయడం గాని, కలిగి ఉండడం గానీ చేయకూడదని చట్టపరంగా వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి.

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 31.**ఈరోజు తాడేపల్లిగూడెం జి ఆర్ పి ఎస్ ఐ అప్పారావు తెలిపిన కేసు వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి . ది. 30.12.2025 వ తేదీ రాత్రి సమయంలో నిడదవోలు బి నవాబ్ పాలెం రైల్వే స్టేషన్ల మధ్య ఎర్ర కాలువ దగ్గరలో కె ఎమ్ నోబర్ .549/27- 25 వద్ద మరియు అప్ లైన్ ట్రాక్ మధ్య ఎవరో గుర్తుతెలియని సుమారు 30 నుండి 35 సం..ల వయస్సు కలిగిన వ్యక్తి రత్నాచల్ ఎక్స్ ప్రెస్ రైలు వెళ్ళు సమయము లో రైల్వే ట్రాక్ మీదకు రాగా రైలు గుద్ది ఈడ్చుకొని పోగా, మృతుని తల పూర్తి గా తెగి పోయి పగిలి పోయి ఆనవాలు లేకుండా పోయి, అక్కడికక్కడే మృతి చెందినట్లు మృతుని వివరాలు తెలియ రానట్లు మృతదేహమును తాడేపల్లిగూడెం ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించి మార్చురీ రూమ్ నందు భద్రపరిచినట్లు మృతుడు బ్లూ, ఆరెంజ్ గడుల చొక్కా, ఎరుపు, నలుపు షార్టులు ధరించి ఉన్నట్లు మృతునికి సంబంధించి ఏ విధమైన వివరాలు తెలియ రానట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాడేపల్లిగూడెం జి ఆర్ పి ఎస్ ఐ అప్పారావు తెలియజేసినారు. వివరాలు తెలిసి 9490617090. రైటర్ 8019157528 నంబర్లకు ఫోన్ చేసి తెలపాలని తాడేపల్లిగూడెం జి ఆర్ పి ఎస్. ఐ. పి.అప్పారావు తెలియజేసారు.

## సనాతన ధర్మం ఆచరించాలి: ఎమ్మెల్యే బొలిశెట్టి.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 31.** ప్రజలందరూ సనాతన ధర్మాలను ఆచరించి భగవంతుని ఆశీస్సులు పొందాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వవిప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆకాంక్షించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం పెద తాడేపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి, కుంచనపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి, పాతూరు శ్రీ లక్ష్మీనరసింహస్వామి తదితర ఆలయాలను ఎమ్మెల్యే సందర్శించారు.ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి తదితర పర్వదినాలలో ప్రజలందరూ భక్తి ప్రపత్తులతో భగవంతుని ఆశీస్సులు పొందాలని, సనాతన ధర్మాలను ఆచరించాలని అన్నారు. ఫిబ్రవరిలో జరిగే కుంచనపల్లి శ్రీ వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలలో ప్రజలందరూ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. దేవాలయాల నిర్మాణానికి నిర్వహణకు సహకరిస్తున్న భక్తులందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. హిందూ సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం ప్రజలందరి బాధ్యత అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి తో పాటుగా పుల్లా బాబి, వర్తనపల్లి కాశి, పరిమి సురేష్, కరటూరి గోవింద్, పాలూరు వెంకటేశ్వరరావు, నల్లగంచి రాంబాబు, వాడపల్లి సుబ్బరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు

## క్రీడా నైపుణ్యం పెంపొందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే శ్రీనివాస్.




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 31.**

విద్యార్థులందరికీ క్రీడా నైపుణ్యాలు పెంపొందించాలనే లక్ష్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడాకారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. హై స్కూల్ ఆవరణలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం ఆయన సమీక్షించారు. వాటర్ ఫౌంటెన్ ప్రారంభించి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన సౌకర్యాలు లేక ఎందరో ప్రతిభావంతులైన విద్యార్థులు క్రీడల్లో రాణించలేకపోతున్నారని అన్నారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న ప్రతి విద్యార్థికి ప్రోత్సాహాన్ని అందిస్తామని ఆయన తెలియజేశారు. పి ఫోర్ విధానాల్లో చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమాలను త్వరలోనే పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ బృహత్తర అభివృద్ధి కార్యక్రమాన్ని ఎంతో శ్రమతో, అంకితభావంతో నిర్వహిస్తున్న ఎన్ వి సత్యనారాయణ బృందాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశి, బొలిశెట్టి రాజేష్, తోట రాజా, పుల్లా బాబి, ఎన్ వి సత్యనారాయణ, పాలూరి వెంకటేశ్వరరావు, వాడపల్లి సుబ్బరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు

## ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రముఖ నాయకులకు కంబాల నూతన సంవత్సర శుభాకాంక్షలు....



**గోకవరం, పెన్ పవర్, డిశంబర్ 31:** కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాలోని పలువురి, ప్రజాప్రతినిధులు, భారతీయ జనతా పార్టీ ప్రముఖ నాయకులను విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు బుధవారం కలిసి, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కాకినాడ జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ లక్ష్మీ ప్రసన్న, జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు), ఏపీ స్టేట్ అడ్వైజరీ బోర్డు అండ్ చైల్డ్ లేబర్ చైర్మన్ వేటుకూరి సూర్యనారాయణ రాజు, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్, మాజీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు అనిమిరెడ్డి మాల కొండయ్య, కాకినాడ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, శ్రీవత్సవాయ వరాల బాబు, జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, బీజేపీ రాజానగరం నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి, సీనియర్ నాయకులు ఏపీఆర్ చౌదరిలను మర్యాదపూర్వకంగా కలిసి సాలువాలతో సత్కరించి, రామసేన (2026) డైరీలు, క్యాలెండర్లు, స్వీట్ బాక్స్ లను అందజేశారు. వారికి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ప్రముఖులతో పలు అంశాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, కరిబండి వెంకటేశ్వరరావు, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, కర్రి మణికంఠ, అంబటి శ్రీను, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఆదం మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## కూటమిప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం -సువర్ణ రాజు



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 31.**

కూటమి ప్రభుత్వం ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యపడుతుందని జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు అన్నారు. నియోజకవర్గంలోని దేవరపల్లి మండలం పరిధిలోని దుద్దుకూరు గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ను సువర్ణ రాజు బుధవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతుంది అన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి రాష్ట్రాన్ని ప్రగతి పదం లో నిలుపుతున్నారన్నారు. మరో 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడం ఖాయం అన్నారు. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ వంటి మానవత్వం కలిగిన వ్యక్తుల ఆవశ్యకత ఎంతో అవసరం అన్నారు. కార్యక్రమంలో భాగంగా టిడిపి రాజమహేంద్రవరం పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ముళ్ళపూడి దొరాజి చౌదర్ని జనసేన పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు శ్రీరామ మూర్తి, బిజెపి నాయకులు రామారావు, ఏఎంసి డైరెక్టర్ పోలిమాటి నాని, ఇందిర, కే తాతారావు, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## గీతం విశ్వవిద్యాలయంలో 17వ గిరిజన యువ సమ్మేళనం ప్రారంభం




ఆకట్టుకున్న సంప్రదాయ నృత్యాలు గిరిజన సంస్కృతికి ఘన వేదిక

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 31 :**భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల మరియు క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 17వ గిరిజన యువ సమ్మేళనం బుధవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఘనంగా ప్రారంభమైంది. ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన గిరిజన యువత పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరై ఉత్సా హంగా పాల్గొన్నారు.గిరిజన యువతకు దేశం లోని సాంకేతిక, పారిశ్రామిక అభివృద్ధిపై అవ గాహన కల్పించడంతో పాటు భారతదేశపు విభిన్న సాంస్కృతిక వారసత్వాన్ని పరిచయం చేయడమే లక్ష్యంగా వారం రోజుల పాటు ఈ సమ్మేళనం నిర్వహించనున్నారు.కార్యక్రమాన్ని ప్రారంభించిన మై భారత్ (నెహ్రూ యువకేంద్ర సంఘటన్) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల డైరెక్టర్ అంసుమన్ ప్రసాద్ దాస్ మాట్లాడుతూ, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల్లోని వామ పక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన యువతకు దేశంలో జరుగుతున్న అభి వృద్ధిని ప్రత్యక్షంగా చూపించేందుకు ఇటువంటి యువ సమ్మేళనాలు దోహదపడతాయన్నారు. భారత రాజ్యాంగం రిజర్వేషన్ వ్యవస్థ ద్వారా గిరిజనులకు కల్పిస్తున్న అవకాశాలను అర్హులైన యువత పూర్తిగా అవగాహన చేసుకుని సమర్థ వంతంగా వినియోగించుకోవాలని సూచించా రు.ఆధునిక నైపుణ్యాలను సంప్రదాయ జ్ఞానం తో సమన్వయం చేస్తూ అభివృద్ధిలోని అంతరా లను తగ్గించి, స్థిరమైన ఉపాధి అవకాశాలను సృష్టించి తమ గిరిజన సమాజాల సమగ్ర అభి వృద్ధికి యువత ముందుండాలని ఆయన పిలు పునిచ్చారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా మాత్రమే కాకుండా, జాతి నిర్మాణంలో మార్పు కారకులుగా గిరిజన యువత క్రియాశీల పాత్ర పోషించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మై భారత్ విశాఖపట్నం ఉప డైరెక్టర్ జి. మహేశ్వరరావు, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిబిపి) కమాండెంట్ సురజ్ ప్రకాశ్ జోషి, హెచ్‌పీసీఎల్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ జనరల్ మేనేజర్ పి. విజయకుమార్, వినియోగదారుల కోర్టు న్యాయమూర్తి రెహము న్నిసా బేగం, గీతం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వి.జి. రెడ్డి, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత లీలాప్రసాద్, సెట్విస్ అధికారి ఎం. రమ్య, సీనియర్ పాత్రికేయుడు ఎన్. నాగేశ్వరరావుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.సాంస్కృతిక వైభవంగా గిరిజన నృత్యాలు సమ్మేళనం సందర్భంగా ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన గిరిజన యువత తమ సంప్రదాయ సామూహిక నృత్యా లతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. డిజిటల్ యుగంలోనూ తమ సాంస్కృతిక గుర్తింపును ఎలా పరిరక్షించుకుంటున్నారో ఈ ప్రదర్శనలు స్పష్టంగా చాటాయి. సంప్రదాయ వేషధారణలో ప్రదర్శించిన లయాత్మక నృత్యా లు, ఆత్మీయ సంగీతం, వేణువుడప్పుల వంటి వాద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన ఘటన

**4.8 కేజీల శిశువుకు సహజ ప్రసవం**

**పండంటి శిశువు జననం**

**రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వైద్య బృందానికి అభినందనలు**

**విశాఖ, పెన్ పవర్, డిసెంబర్ 31 :**అనకాపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రి వైద్య బృందం అరుదైన వైద్య విజయాన్ని నమోదు చేసింది. సూపర్ స్పెషాలిటీ సదుపాయాలు లేని జిల్లా ఆసుపత్రిలోనే 4.8 కేజీల బరువు కలిగిన శిశువును సురక్షితం గా సహజ ప్రసవం ద్వారా జన్మింపజే సి వైద్యులు తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. సుమారు నాలుగు గంటలపాటు నిరంతర శ్రమతో వైద్యులు, నర్సులు తీసుకున్న జాగ్రత్తల వల్ల తల్లీబిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నా రు.పెందుర్తి ప్రాంతానికి చెందిన కె. రూపవతి 25 గర్భవేదనల తో మంగళవారం అర్ధరాత్రి అనకాపల్లి జిల్లా ఆసుపత్రి లో చేరారు. ఇది ఆమెకు తొలి కాన్పు. గర్భధారణ ఎనిమిదో నెలలో చేసిన అల్ట్రాసౌండ్‌లో శిశువు బరువు సుమారు 3 కేజీలుగా అంచనా వేయగా, తొమ్మి ది నెలలు పూర్తయ్యే సరికి శిశువు బరువు గణనీయంగా పెరిగింది. దీంతో సహజ ప్రసవం లేదా సిజేరియన్‌రెండు విధానాలకూ అవస రమైన అన్ని ఏర్పాట్లను వైద్యులు ముం దుగానే సిద్ధం చేశారు.ప్రసవ సమయంలో శిశువు తల బయటకు వచ్చినప్పటికీ భుజాలు బయటకు రాకపోవడంతో క్షణాల పాటు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. శిశువు అధిక బరువుతో ఉండటమే ఇందుకు కారణం. ఈ దశలో సిజేరియన్ తప్ప నిసరి అవుతుందన్న ఆందోళన ఏర్పడినా, వైద్యులు 'వుడ్స్ కార్క్ స్క్రూ' మ్యానోవర్ అనే ప్రత్యేక వైద్య పద్ధతిని నైపుణ్యంతో అమలు చేశారు. ఫలితంగా శిశువు భుజాలు సుర క్షితంగా బయటకు వచ్చి సహజ ప్రసవం విజ యవంతమైంది.డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబు మాట్లాడుతూ, సెకండరీ స్థాయి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇలాంటి అధిక రిస్క్ కేసుల్లో సహజ ప్రసవం జరగడం చాలా అరు దని తెలిపారు. ఈ ప్రక్రియలో డాక్టర్ సౌజన్య, డాక్టర్ మానస పీహెచ్‌డీ థర్డ్ ఇయర్ విద్యార్థి ని, స్టాఫ్ నర్సులు జగదీశ్వరి, జే. కుమారి, ఏఎన్ఎం సరస్వతి కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.సాధారణంగా 4 కేజీలకు మించి బరువు కలిగిన శిశు వులను 'మాక్రోసోమియా' కేసులుగా పరిగణిస్తారు. ఇలాంటి సందర్భాల్లో శిశువుకు శ్వాసకోశ సమస్యలు, తల్లికి అధిక రక్తస్రావం లేదా పెర్నియల్ టియర్ వంటి ప్రమా దాలు తలెత్తే అవకాశం ఉంటుంది. అందువల్ల చాలా సందర్భాల్లో వైద్యులు సిజేరియన్‌కు ప్రాధాన్యం ఇస్తారు. అయితే, అనకాపల్లి జిల్లా ఆసుపత్రి వైద్యులు తీసుకున్న అప్రమత్తత, అనుభవంతో ఈ ప్రమాదాలను అధిగమించి సహజ ప్రసవాన్ని సాధ్యం చేశారు.ఈ ఘనతపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వైద్య బృందాన్ని అభినందించారు. "అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలో నెలకు సుమారు 400 ప్రసవాలు జరుగుతుంటే, వాటిలో 65 నుంచి 70 శాతం వరకు సహజ ప్రసవాలే కావడం అభినందనీయం. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించే ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరుగుతోంది. కొత్త సంవత్సరంలోనూ ఇదే స్ఫూర్తితో సహజ ప్రసవాలకు వైద్యులు మరింత ప్రాధాన్యం ఇవ్వాలి" అని మంత్రి ఆకాంక్ష వ్యక్తం చేశారు.

ఈ ఘటన అనకాపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల అంకితభావానికి నిదర్శనంగా నిలిచి, ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరిచింది.




## కోడి కత్తులు తయారు చేస్తున్న వ్యక్తి అరెస్టు - సీఐ నాయక్



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 31.**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడిపుంజులకు కట్టే కత్తులను తయారు చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు దేవరపల్లి సీఐ నాగేశ్వర్ నాయక్ తెలిపారు. బుధవారం సాయంత్రం అయిన స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని హుకుంపేట గ్రామానికి చెందిన ఒక వ్యక్తి కోడి కత్తులు తయారు చేస్తున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి చేశారన్నారు. ఎస్సై మనోహర్, శిక్షణ ఎస్ఐ శివ గణేష్ లు సంఘటన స్థలానికి వెళ్లి అదుపులో తీసుకున్నామన్నారు. అతని వద్ద 40 తయారుచేసిన కత్తులు, కత్తులు తయారు చేయడానికి ఉపయోగించే పరికరాలు ఉన్నాయన్నారు. వాటిని స్వాధీనం చేసుకుని నిందితుని అదుపులో తీసుకొని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇది ఇలా ఉంటే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎక్కడైనా కోడి పందెములు నిర్వహించడానికి ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గోపాలపురం, దేవరపల్లి మండలాల్లో ఇప్పటికే సుమారు 700 మంది పై కేసులు నమోదు అయ్యి ఉన్నాయన్నారు. వారిలో కొంతమందిని బైండ్ వార్ చేసుకోవడం జరిగిందన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదన్నారు.

## ఎం.పి.యు.పి.ఎస్.పాఠశాలను పరిశీలించిన కామేశ్వరి




**వి.ఆర్.పురం**

**పెన్.పవర్.డిసెంబర్.31:**మండలంలోని వడ్డిగూడెం ఎం.పి.యు.పి.ఎస్.పాఠశాల పరిసరాలను బి.జె.పి.జిల్లా కార్యదర్శి బొర్రా కామేశ్వరి పరిశీలించారు.పాఠశాలలోఉన్న సమస్యలను ఉపాధ్యా యులను,విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంత రం విద్యా ర్థులతో కలసిబోజనంచేశారు.ఈసంద ర్భంగా బి.జె.పి. జిల్లా కార్యదర్శి బొర్రా కామేశ్వరి,మాట్లాడుతూ విద్యార్థు లు పట్టుదలతోచదువుకొని,మంచిమార్కులతో పాసు అయి,మీతల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని,కోరారు.విద్యార్థులకు ఉపాధ్యా యులు పాఠాలను అర్థం అయ్యేవిధంగా బోదించి,నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిద్దిదాలని,కోరారు.ఈకార్య క్రమంలో కె.వెంకటరమణ (హెచ్.ఎం. )పాఠశాల ఉపాధ్యా యులు తదితరులుపాల్గొన్నారు.

# సంక్షేమ పాలనకు ప్రతీక కూటమి ప్రభుత్వం ముందస్తు పెన్షన్ల పంపిణీతో పాటు లబ్ధిదారులతో న్యూ ఇయర్ వేడుకలు :

* రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**పాడేరు, పెన్ పవర్, డిసెంబర్ 31:**అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం టోకూరు పంచాయతీ పరిధిలోని రావివలస, ములియగూడ, పూలగూడ గ్రామాల్లో రాష్ట్ర జిసిసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించారు. మండల ప్రధాన కార్యదర్శి నరేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్థులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతూ కిడారి శ్రావణ్ కుమార్, స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రారంభించిన సంక్షేమ బాటను నేడు నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రజల సంక్షేమమేనని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో వృద్ధులకు ₹4,000, వికలాంగులకు ₹6,000, ఒంటరి మహిళలకు ₹4,000, వితంతువులకు ₹4,000, చికిల్ సెల్ అనీమియా బాధితులకు ₹10,000, పెరాల్సిస్ వంటి కఠిన వ్యాధిగ్రస్తులకు ₹15,000 పెన్షన్లు అందిస్తున్నామని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో అభివృద్ధి, సంక్షేమాలు నిలిచిపోయాయని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి పునరుజ్జీవనం పొందిందని అన్నారు.

భవిష్యత్తులో ప్రతి కుటుంబానికి ఆర్థిక స్థిరత్వం కల్పించే దిశగా మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని, నిరుద్యోగ యువతకు ఉపాధిఉద్యోగ అవకాశాలు విస్తృతంగా కల్పిస్తామని చెప్పారు.

ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు కనిపించగా, కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనకు ఇది నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు చిట్టాం మురళి, బీజేపీ మండల అధ్యక్షులు సోమరాజు, మాజీ మండల అధ్యక్షులు బుజ్జిబాబు, మాజీ ప్రధాన కార్యదర్శి ఆనందరావు, స్టేట్ లేబర్ బోర్డు డైరెక్టర్ జోగులు, పార్లమెంట్ కార్యదర్శి సుందరరావు, స్టేట్ ఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ కార్యదర్శి నిర్మల, మాజీ ఉపాధ్యక్షుడు దొన్ను, సీనియర్ నాయకులు వీరమళ్ళు, శివ, గ్రామ అధ్యక్షుడు శ్యాం, టీడీపీ నాయకులు లక్ష్మణరావు, జగన్ దేముడు, గంగులు రమేష్, గణేష్, నగేష్, శ్యామ్, బాలు, చిరంజీవి, రవీంద్ర, గంగన్న, చంద్రరావు, రంజిత్, వెంకటి ఆనంద్, సోమన్న, నగేష్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ పంపిణీలో జనసేన నాయకులు



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 31 :-** చింతపల్లి గ్రామపంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న చింతపల్లి పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు సుర్ల వీరేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రజా రంజక పాలన సాగుతుందని అందరికీ పెన్షన్లు అందజేస్తుందని తెలిపారు,రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నూతన సంవత్సరానికి ఒకరోజు ముందుగానే వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ అందించడం వల్ల పెన్షన్ దారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి కూటమి ప్రభుత్వానికి సుర్ల వీరేంద్ర కుమార్ కృతజ్ఞతలు తెలిపారు

# డీవీఎంసీ సభ్యునిగా ములకలపల్లి రాజు నియామకం.



**పరవాడ (పెన్ పవర్) డిసెంబర్ 31:** అనకాపల్లి జిల్లా ఎస్సీ ఎస్టీ డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మోనిటరింగ్ (డివిఎంసి) సభ్యునిగా ములకలపల్లి రాజు (ఎండి రాజు) ఎంపికయ్యారు. ఈ మేరకు బుధవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శ్రీమతి విజయ్ కృష్ణన్ చేతుల మీదగా ఉత్తర్వులు అందుకున్నారు. ఎస్సీ ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి, వారి హక్కులు విధులు పై అవగాహన కల్పించడానికి, వారి అభివృద్ధికి డివిఎంసి కృషి చేస్తుంది. డివిఎంసి కి చైర్మన్ గా జిల్లా కలెక్టర్ ఉంటారు. ఇందులో ఎస్సీ ఎస్టీ వర్గాల నుండి ఐదుగురు, ఎన్జీవోల నుండి ముగ్గురు, మొత్తం ఎనిమిది మంది సభ్యులుగా ఉంటారు. డివిఎంసి సభ్యునిగా రాజును నియమించడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ ఎస్టీ వర్గాల అభివృద్ధికి, వారి హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ పదవి రావడంలో విశేషం కృషి చేసిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు, జనసేన పార్టీ మండల ఇన్చార్జ్ పంచకర్ల ప్రసాద్, ఉమ్మడి రూరల్ విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# 2025లో కూటమి ప్రభుత్వ పాలన చరిత్రాత్మకం సంక్షేమం, అభివృద్ధిలో రికార్డు విజయాలు

## రాష్ట్ర జిసిసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**పాడేరు, పెన్ పవర్, డిసెంబర్ 31:**అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం 2025 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో సాధించిన విజయాలు రాష్ట్ర చరిత్రలోనే మైలురాయిగా నిలిచాయని విలేకర్ల సమావేశంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జిసిసీ) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఆయన తెలిపారు.

సూపర్ సిక్స్ పథకాలు ప్రజల నుంచి విశేష స్పందన పొందాయని, 'తల్లికి వందనం' కింద రూ.10,090 కోట్లను 67.27 లక్షల మంది విద్యార్థులకు అందించామని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు శ్రీశక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించగా, ఇప్పటికే 3.25 కోట్ల ప్రయాణాలు జరిగాయని, దీనికి రూ.1,144 కోట్ల వ్యయం జరిగిందని వివరించారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఎక్కడైనా పెన్షన్ తీసుకునే వెసులుబాటు కల్పించామని చెప్పారు.

అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామని, దీపం2 కింద ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తూ రూ.2,684 కోట్ల వ్యయంతో దాదాపు రెండు కోట్ల సిలిండర్లు పంపిణీ చేశామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఇప్పటివరకు రూ.50 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని, నెలకు సగటున రూ.2,750 కోట్లు పంపిణీ జరుగుతోందని చెప్పారు.

మత్స్యకార భరోసా, నేతన్నలకు ఉచిత విద్యుత్, ఆటో డ్రైవర్లకు వార్షిక సాయం, అన్నా క్యాంటీన్ల ద్వారా కోట్లాది మందికి భోజన సౌకర్యం వంటి పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని పేర్కొన్నారు. మైనారిటీలు, పాస్టర్లు, ఇమామ్‌లు, మౌజన్లు, పురోహితులు, నాయీ బ్రాహ్మణులు, జూనియర్ లాయర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లకు గౌరవ వేతనాలు, గ్రాట్యుటీలు అమలు చేయడం ద్వారా సామాజిక భద్రతను బలోపేతం చేశామని తెలిపారు. విద్య, ఉపాధి రంగాల్లో మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టుల భర్తీ, 5,757 కానిస్టేబుల్ నియామకాలు పూర్తయ్యాయని చెప్పారు. పరిశ్రమల రంగంలో సీఐఐ సమ్మిట్ ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16 లక్షలకుపైగా ఉద్యోగాలు రానున్నాయని, విశాఖ ఐటీ హబ్, గూగుల్‌రిలయన్స్ డేటా సెంటర్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రాజెక్టులు రాష్ట్ర భవిష్యత్తును మార్చనున్నాయని అన్నారు.

వ్యవసాయం, నీటి నిర్వహణ, రహదారులు, పారిశుధ్యం, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం, పోలవరంవెలిగొండ వంటి సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి పునర్నిర్మాణం, విశాఖఅమరావతితిరుపతి మూడు ప్రాంతాల సమతుల్య అభివృద్ధి ద్వారా రాష్ట్రం డబుల్ డిజిట్ వృద్ధి (11.28%) సాధించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో అనేక జాతీయ ప్రాజెక్టులు రాష్ట్రానికి దక్కాయని చెప్పారు.

మొత్తంగా 2025 సంవత్సరం కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమంఅభివృద్ధి రెండింటికీ సమన్యాయం చేసిన ఏడాదిగా నిలిచిందని, రాబోయే రోజుల్లో మరింత వేగంగా ప్రజల కలలను సాకారం చేస్తామని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరేంద్ర, మాజీ పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు చిట్టాం మురళి, బీజేపీ మండల అధ్యక్షులు సోమరాజు, మాజీ మండల అధ్యక్షులు బుజ్జిబాబు, మాజీ ప్రధాన కార్యదర్శి ఆనందరావు, స్టేట్ లేబర్ బోర్డు డైరెక్టర్ జోగులు, పార్లమెంట్ కార్యదర్శి సుందరరావు, స్టేట్ ఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ కార్యదర్శి నిర్మల, మాజీ ఉపాధ్యక్షుడు దొన్ను, సీనియర్ నాయకులు వీరమళ్ళు, శివ, గ్రామ అధ్యక్షుడు శ్యాం, టీడీపీ నాయకులు లక్ష్మణరావు, జగన్ దేముడు, గంగులు రమేష్, గణేష్, నగేష్, శ్యామ్, బాలు, చిరంజీవి, రవీంద్ర, గంగన్న, చంద్రరావు, రంజిత్, వెంకటి ఆనంద్, సోమన్న, నగేష్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి సర్కార్ పాలన డాక్టర్ కందుల నాగరాజు



**అల్లిపురం పెన్ పవర్ డిసెంబర్ 31:**ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి సర్కార్ పాలన విజయవంతంగా కొనసాగుతుందని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు తెలిపారు.

32వ వార్డు అల్లపురం ప్రాంతంలో ఆయన వృద్ధులకు పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకరోజు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం అందరికీ పెన్షన్లను అందజేస్తుందని చెప్పారు. ప్రజల మంచి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు.

ప్రజలకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు తరతకుండా రాష్ట్రంలో ప్రజా రంజక పాలన సాగుతుందని వెల్లడించారు.

గత వైసిపి ప్రభుత్వం హయాంలో కంటే నేటి కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్రం మరింత అభివృద్ధి దిశగా పయనిస్తుందని తెలిపారు.

ఈ ప్రభుత్వ పాలనలో ప్రజల స్వేచ్ఛగా బ్రతుకుతున్నారని చెప్పారు.

గత ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛ లేకుండా వాళ్ళని అనగదొక్కే ప్రయత్నాలు చేశారని తెలిపారు.

పరిధిలు, పరిమితులు నిర్దేశించి ప్రజల గొంతు నొక్కారని ఆరోపించారు.

కూటమి సర్కార్ ప్రభుత్వం రావడంతో ప్రజలకు స్వేచ్ఛ లభించిందన్నారు. విశాఖ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ 32 వ వార్డు అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తుందని ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ బుజ్జి, కృష్ణ ,వై.ఆది బాబు, కే.అప్పారావు, లలిత కుమారి ( డబ్ల్యూడిఎస్), ఇన్చార్జ్ అడ్మిన్ కృష్ణ కుమార్ యాదవ్, పి.నేలబాబు తదితరులు పాల్గొన్నారు.

# జీటిడబ్ల్యూ బాలికల హాస్టల్‌లో సికెల్ సెల్ స్పెషల్ డ్రైవ్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 31**:అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు జీకే వీధి పీహెచ్‌సీ, రింతాడ సబ్‌సెంటర్ పరిధిలోని జీటిడబ్ల్యూ బాలికల హాస్టల్‌లో సికెల్ సెల్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ఋుషశ్రీ, డాక్టర్ శివరామ్ ఆధ్వర్యంలో నిర్వహించగా 71 మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేశారు.పరీక్షల్లో ఇద్దరు విద్యార్థినులను సికెల్ సెల్ క్యారియర్‌లుగా గుర్తించి, మెరుగైన పరీక్షల కోసం పాడేరు వెళ్లాలని సూచించారు. తదనంతరం హాస్టల్‌లోని వంటశాల, వాష్‌రూములు, తరగతి గదులను వైద్య బృందం తనిఖీ చేసింది. వంటశాలలో నీరు నిల్వ లేకుండా, ఎలాంటి చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని, వంట పాత్రలను నిత్యం శుభ్రం చేయాలని సూచించారు.అలాగే వాష్‌రూములను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థినులకు వేడి నీరు అందించాలని, హాస్టల్ చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు.వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, గజ్జి వంటి వ్యాధులు వ్యాపించకుండా నివారించవచ్చని వివరించారు. ప్రతి గురువారం అందరూ విద్యార్థినులు ఐరన్ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని, దాని వల్ల రక్తహీనత రాకుండా ఉంటుందని అవగాహన కల్పించారు. ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థినులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆరోగ్య విద్య బోధించారు.ఈ కార్యక్రమంలో జీకే వీధి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఋుషశ్రీ, డాక్టర్ శివరామ్, హెచ్‌వీ ఎర్రయమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ నిర్మల, హెల్త్ అసిస్టెంట్ ఎం. సత్యనారాయణ,హెచ్‌ఎం సుమిత్ర, వార్డెన్ గంగాభవాని, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితుల పాలిట దేవదూతగా మారిన మహారాణిపేట సీఐ దివాకర్ యాదవ్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 31 :**కష్టం చెప్పుకోవడానికి పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఓ నిరుపేద మహిళకు, ఆమె ఇద్దరు పిల్లలకు ఆశాజ్యోతి వెలిగించారు మహారాణిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దివాకర్ యాదవ్. బాధితుల పరిస్థితి ని స్వయంగా తెలుసుకుని, మానవతా దృక్ప థంతో స్పందించిన ఆయన చేసిన సహాయం ప్రజల హృదయాలను గెలుచుకుంటోంది. మహా రాణిపేట దండుబజార్ ప్రాంతానికి చెందిన జైబూన్ అనే మహిళ 2007 సంవత్సరంలో బాషా అనే వ్యక్తితో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. అయితే పెళ్లి అయినప్పటి నుంచే భర్త వేధింపులు తట్టుకోలేక, చివరకు ఇద్దరు ఆడపి ల్లలతో పాటు తల్లి సహాయంతో జీవనం సాగి స్తోంది. కుటుంబ పోషణ భారమంతా ఆమెపై పడటంతో, ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ పెద్ద కుమార్తెను ఇంటర్మీడియట్ వరకు, చిన్న కుమా ర్తెను తొమ్మిదో తరగతి వరకు చదివించింది.

ఆర్థిక ఇబ్బందులు తీవ్రమవడంతో న్యాయం కోసం సోమవారం విశాఖపట్నం పోలీస్ కమిష నర్‌ను ఆశ్రయించింది. ఆమె గోడు విన్న సీపీ బాధితులను మహారాణిపేట సీఐ దివాకర్ యా దవ్‌కు పంపించారు. బాధిత కుటుంబ పరిస్థితి ని కళ్లారా చూసిన సీఐ దివాకర్ యాదవ్ వెంట నే స్పందించారు.ఇద్దరు బాలికల చదువుకు అవసరమైన పుస్తకాలు, ట్యూషన్ ఫీజులు అందించడమే కాకుండా, జైబూన్ తల్లికి చీరలు కొనిచ్చారు. ఇకపై పిల్లల చదువుకు అవసరమై న ఖర్చులను తానే చూసుకుంటానని భరోసా ఇచ్చారు. అలాగే జైబూన్ భర్తను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి, ఆమెకు జరిగిన అన్యాయంపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సాధారణంగా పోలీస్ స్టేషన్లలో బాధితులతో దురుసుగా వ్యవహరిస్తారనే అభిప్రాయం ఉ న్నా, దానికి పూర్తి భిన్నంగా మానవతా విలు వలతో స్పందించిన మహారాణిపేట సీఐ దివాకర్ యాదవ్‌ను విశాఖ ప్రజలు హృదయపూర్వ కంగా అభినందిస్తున్నారు. బాధితుల పాలిట పోలీస్ అంటే భరోసా, సహా యం అనే అర్థాన్ని మరోసారి నిరూపించారు సీఐ దివాకర్ యాదవ్.

# పింఛన్లు పంపిణీ లో పాల్గొన్న గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు సూరిబాబు....



**నాతవరం,పెన్ పవర్ (డిసెంబర్ 31):** మండల కేంద్రమైన నాతవరం లో బుధవారం పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు పైల సూరిబాబు స్వయంగా పాల్గొని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.టిడిపి గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు శెట్టి నానాజీ పాల్గొన్నారు.

# నాతవరం లో ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు...



**నాతవరం,పెన్ పవర్ (డిసెంబర్ 31):** మండల కేంద్రమైన నాతవరం లో బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ జరిగింది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఒక్కరోజు ముందే పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా స్థానిక పిఎసిఎస్ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం లబ్ధిదారులు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.అబాగ్యుల సంక్షేమం కోసం ఏకకాలంలోనే పెంచిన పెన్షన్ పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని అప్పిరెడ్డి మాణిక్యం అన్నారు.ు

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 31**:పేదల సేవలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని పెదజాడుమూరు, నిమ్మలపాలెం, వసువాడ, సంకాడ కొత్తూరు, సంకాడ గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షన్ దారులకు ఇంటింటా వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు.గత రెండు నెలలుగా (సెప్టెంబర్, అక్టోబర్) సాంకేతిక సమస్యల కారణంగా పెన్షన్ నిలిచిపోయిన 20 మంది లబ్ధిదారులకు ఆయా రెండు నెలల పెన్షన్లను కలిపి ఒక్కొక్కరికి రూ.12,000 చొప్పున అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు దేశగిరి గోవిందరావు, యూనిట్ ఇన్‌చార్జి మామిడి చంటిబాబు, తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేశగిరి గంగాధర్, మాజీ ప్రధాన కార్యదర్శి మామిడి నాగేంద్ర, మాజీ ఎంపీటీసీ మొట్టడం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# గోడిచింతలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జనసేన నాయకులు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 31:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడ పంచాయతీ పరిధిలోని గోడిచింత గ్రామంలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కొయ్యం బాలు, రింతాడ పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ (సిద్దు) ఆహ్వానం మేరకు జనసేన పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అరుకు పార్లమెంట్ జనసేన పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్, జనసేన నాయకులు గబులంగి గణేష్, సాగిన భ్రమ్మాజీ పాడల్, గడుతూరి పరమేష్ పాల్గొన్నారు. అలాగే వంచుల పంచాయితీ ఉపాధ్యక్షుడు గుండ్ల రఘువంశీ, వీరమహిళ బూడిద విజయకుమారి, జనసేన కార్యకర్తలు చల్లంగి దేవుడుబాబు, కట్టుపల్లి రాంప్రసాద్, బూడిద పద్మాకర్ తదితరులు పాల్గొని క్రిస్మస్ వేడుకల్లో సందడి చేశారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఐక్యత, సోదరభావం పెంపొందించే పండుగగా క్రిస్మస్‌ను నిర్వహించుకోవాలని పేర్కొన్నారు.

## 87వ వార్డ్ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం

* ముఖ్య అతిథి గా టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం




**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,డిసెంబర్ 31 :**మహా విశాఖ నగర పాలక సంస్థ 87వ వార్డ్ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి ప్రారంబించారు . కార్యక్రమానికి ముఖ్య అతిధి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం సచివాలయం సిబ్బందితో కలిసి పంపిణి చేశారు . రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం అర్హులుకు పెన్షన్ పంపిణీ ఒక రోజు ముందుగానే 31వ తారీఖున అందజేయడం జరుగుతుందని .అందులో భాగంగా వార్డ్ లో కూటమి కుటుంబ సభ్యులు మరియు సచివాలయం సిబ్బందితో కలిసి అర్హులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం వాళ్ల ఇంటి వద్దకు వెళ్లి అందజేయడం జరిగిందని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారని అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అదేవిధంగా కృషి చేస్తామని జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, రాజన్ రాజు,దానయ్య, బొడ్డేటి సత్తిబాబు, కళ్లేపల్లి శ్రీనివాసవర్మ, గండిమాన కనకరాజు,బొడ్డా సన్యాసి,గండేపల్లి రాము,బొడ్డేటి దేముళ్ళు,కడుపుట్ల శ్రీను,కళ్లేపల్లి అశోక్ వర్మ, జాన్ రమేష్,కళ్యాణ్ చెక్రవర్తి,సుందర్ సునీల్,దాలయ్య,పాల్ సచివాలయం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## జమలమ్మ దినకార్యానికి హాజరైన ఎంపీ డాక్టర్ గుమ్మా తనూజ రాణి వినయ్ దంపతులు



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,డిసెంబర్ 31:** పెదబయలు మండలం రూడకోట గ్రామానికి చెందిన వైసీపీ పార్టీ కుటుంబ సభ్యుడు, అరుకు మాజీ ఎమ్మెల్యేకు విశ్వసనీయ సేవకుడిగా పేరుగాంచిన సింగోయి సింహాచలం యొక్క మాతృమూర్తి కీర్తిశేషులు సింగోయి జమలమ్మ యొక్క దినకార్యానికి అరుకు పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మ తనూజ రాణి,వినయ్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జమలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అరుకు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, వైసీపీ పార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యుడు చెట్టి ఫాల్గుణ, పెదబయలు మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు, రూడకోట సర్పంచ్ కాతారి సురేష్ కుమార్, దారేలా పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు పాంగి మల్లికార్జునరావు పాల్గొన్నారు. అలాగే పలు గ్రామపంచాయతీల మాజీ సర్పంచులు గల్లేల ఆనందరావు, పాంగి సింహాచలం, కిమిడి బొంజు బాబు, వైసీపీ పార్లమెంట్ సోషల్ మీడియా ప్రతినిధి కొండ కించంగి కోటి బాబు హాజరయ్యారు. వైసీపీ పార్టీ సీనియర్ నాయకులు శెట్టి రామారావు, కొమ్మ అనంత పద్మనాభం, వైసీపీ యువజన విభాగం నాయకుడు కాతారి ప్రశాంత్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించాశ్రీరు.

## జీకే వీధి మండల కేంద్రంలో పూడికతీత పనులు ప్రారంభం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 31:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర పర్యవేక్షణలో పూడికతీత పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ కిల్లంగి బాలకృష్ణ, వైసీపీ నాయకులు అరికట్ల ఆంజనేయులు (అంజి), కృపా తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ సుభద్ర మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి పూడికతీత పనులు అనివార్యం కాబట్టి సమయానికి పూర్తి చేయాలని, గ్రామ పౌరులు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు కూడా పనుల సమీక్ష మరియు పునరాలోచనలపై దృష్టి పెట్టారు.

# జేఎన్‌టీయూవీజీ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో విజేతలుగా విజ్ఞాన్ క్రీడాకారులు



**కూర్మన్నపాలెం :పెన్ పవర్ , డిసెంబర్ 31:**విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆటోనమస్, దువ్వాడ, జేఎన్‌టీయూవీజీ అంతర్‌కళాశాలల అథ్లెటిక్స్ పురుషులు మరియు మహిళల ఛాంపియన్‌షిప్‌తో పాటు యూనివర్సిటీ సెలెక్షన్స్‌లో విశేష ప్రతిభను కనబరిచి మరోసారి సంస్థకు గర్వకారణంగా నిలిచింది. విజ్ఞాన్‌కు చెందిన క్రీడాకారులు వివిధ ట్రాక్ మరియు ఫీల్డ్ ఈవెంట్లలో అనేక పతకాలను సాధించి తమ ప్రతిభ, కృషి మరియు క్రీడాస్ఫూర్తిని చాటుకున్నారు.

పురుషుల విభాగంలో, సాయి తేజ డిస్కస్ త్రోలో ప్రథమ స్థానం, జావెలిన్ త్రోలో ప్రథమ స్థానం సాధించి స్టార్ ప్రదర్శన కనబరిచాడు. జై సాయి తరుణ్ 100 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానం పొందగా, సుధీర్ షాట్‌పుట్‌లో ద్వితీయ స్థానం సాధించాడు. రవి తేజ డిస్కస్ త్రోలో ద్వితీయ స్థానం దక్కించుకోగా, పురుషుల 4x100 మీటర్ల రిలే జట్టు కూడా ద్వితీయ స్థానం సాధించింది. మహిళల విభాగంలో, వర్షిణి షాట్‌పుట్‌లో ద్వితీయ స్థానం, జావెలిన్ త్రోలో తృతీయ స్థానం సాధించి ప్రశంసనీయ ప్రదర్శన ఇచ్చింది. నిహారిక ట్రిపుల్ జంప్‌లో ద్వితీయ స్థానం పొందగా, సాత్విక 3000 మీటర్ల పరుగులో తృతీయ స్థానం సాధించింది. మహిళల 4x400 మీటర్ల రిలే జట్టు తృతీయ స్థానం సాధించి మొత్తం పతకాల సంఖ్యను పెంచిందని కళాశాల యాజమాన్యం సంతోషం వ్యక్తం చేసింది . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. జె. సుధాకర్ మరియు రెక్టర్ డా. వి. మాధుసూదన రావు క్రీడాకారులను అభినందిస్తూ వారి కఠిన కృషి, నియమశీలతను ప్రశంసించారు. ఈ విజయాలకు మార్గనిర్దేశం చేసిన ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగానికి చెందిన డా. జె. ప్రసాంత్ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, డా. పి. ఎస్. వి. రమణ, చి. రాంబాబు, జె. దుర్గా, జి. వంశీ కృష్ణల కృషిని ప్రత్యేకంగా కొనియాడారు.

## గూడెం కొత్త వీధి పోలీస్ స్టేషన్‌కి ఏఎస్పి నవ జ్యోత్ మిశ్రా సందర్శన



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 31:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను చింతపల్లి ఏఎస్పి నవ జ్యోత్ మిశ్రా సందర్శించారు. స్టేషన్‌లో ప్రతిభావంతంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ఏఎస్పి నగదు రివార్డులను అందజేశారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. నూతన సంవత్సరం, పండగల సందర్భంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని, పేకాట, కోడిపందెం నిర్వహిస్తే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏఎస్పి మిశ్రా పోలీస్ సిబ్బందిని ప్రోత్సహిస్తూ, ప్రజాసేవలో మరింత కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ సుధాకర్, ఎస్సై సురేష్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్ర ఒడిశా సరిహద్దు గ్రామాల్లో ఎక్సైజ్ దాడులు



**గుమ్మలక్ష్మీపురం డిసెంబర్ 31. పెన్ పవర్ :**నవోదయం 2.0 కార్యక్రమంలో అమలు లో భాగంగా పార్వతీ పురం మన్యం జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ బి.శ్రీనాథుడు ఆదేశములు మేరకు బి.జీవన్ కిషోర్ ఏ.ఈ.ఎస్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం ఆంధ్రా – ఒడిస్సా సరిహద్దు గ్రామాలు ఆంధ్ర –ఒడిశా పోలీసు సిబంది తో కలసి సంయుక్త దాడులు నిర్వహించామని. కురుపాం ప్రోహిబిషన & ఎక్సైజ్ పి.శ్రీనివాసరావు పత్రిక ద్వారా తెలియజేసారు. ఈ సందర్బంగా శ్రీనివాసరావు మాట్లాడుతు. కెరడ,మరియు వలవ గ్రామాలలో నాటు సారా తయారీ స్థావరాల పై ఒడిస్సా ఎక్సైజ్ శాఖతో కలిసి సంయుక్త దాడులు నిర్వహించామన్నారు. నాటు సారా తయారీ కోసం సిద్ధంగా ఉంచిన 5,400 లీటర్ల పులిసిన బెల్లపు ఊట మరియు రవాణా కు సిద్ధంగా ఉంచిన 180 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నాటు సారా పై సరిహద్దులో నిరంతర నిఘా పెడుతున్నామని అయన అన్నారు. ఈ క్రమంలో ప్రజలు పోలీస్ వారికీ సహకరించాలని నాటు సారా తయారీ మరియు రవాణా,అమ్మకాలు చేసే వారిపై ఫిర్యాదులు చేయాలని మా నంబర్ 6302936599 కు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని శ్రీనివాసరావు తెలిపారు. ఈ దాడుల్లో విజయనగరం టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్. గంగాధర్,ఎన్ఫోర్స్ మెంట్ ఎస్సై రాజేశ్వరి. కురుపాం స్టేషన్ ఎస్సై. జె రాజశేఖర్,రాజాం, చీపురుపల్లి,పాలకొండ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెదవలసలో శానిటేషన్ పనులను పర్యవేక్షించిన సర్పంచ్ మరియు వైస్ ఎంపీపీ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 31:**అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం పెదవలస పంచాయతీలో శానిటేషన్ పనులను స్థానిక సర్పంచ్ పాంగి కృష్ణవంశీ మరియు వైస్ ఎంపీపీ సప్ప గెడ్డ ఆనంద్ పర్యవేక్షించారు. సర్పంచ్ మరియు వైస్ ఎంపీపీ స్థలంలో నేరుగా పనుల ప్రగతిని తనిఖీ చేసి, అవసరమైతే తక్షణ మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని పరిశుభ్రతను పెంపొందించడంతో పాటు, స్థిరమైన మరియు సమగ్ర శానిటేషన్ వ్యవస్థను ఏర్పాటు చేయడం లక్ష్యంగా ఉందని తెలిపారు.

# సింహాద్రినాథ నిత్య అన్న ప్రసాదానికి విశాఖ దంపతుల ఉదార విరాళం

**రూ.5 లక్షల చెక్కు అందజేత..భక్తి దానశీలతకు నిదర్శనం**

**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 31 :**సింహగిరిపై కొలువై ఉన్న శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న శ్రీ సింహాద్రినాథ నిత్య అన్నప్రసాద పథకంకు విశాఖపట్నానికి చెందిన భక్త దంపతులు భారీ విరాళం అందజేశారు. విశాఖ నగరంలోని పాండురంగాపురం నివాసితులు పి.ఎ.అభిలాష్ మరియు దివ్య దంపతులు స్వామివారిపై ఉన్న అపార భక్తితో అక్షరాలా ఐదు లక్షల రూపాయలను దేవస్థానానికి విరాళంగా సమర్పించారు. బుధవారం సింహాచలం దేవస్థానాన్ని దర్శించుకున్న దాతలు, ప్రోటోకాల్ కార్యాలయంలోని డొనేషన్ కౌంటర్ నందు విరాళానికి సంబంధించిన చెక్కును దేవస్థాన అధికారులకు అధికారికంగా అందజేశారు.

ఈ సందర్భంగా ఆలయ పర్యవేక్షణాధికారి కె. వెంకటేశ్వరరావు, ప్రజా సంబంధాల అధికారి (పీఆర్ఓ) నాయుడు, ప్రోటోకాల్ జూనియర్ సహాయకులు వరహ నర్సింహం కార్యక్రమంలో పాల్గొన్నారు. దాతల నుండి చెక్కును స్వీకరించిన దేవస్థాన అధికారులు, వారి దానశీలతను మరియు స్వామివారిపై ఉన్న భక్తిని ప్రశంసిస్తూ, దేవస్థానం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. వేలాది మంది భక్తుల ఆకలి తీర్చే మహత్తర లక్ష్యంతో నిర్వహిస్తున్న నిత్య అన్నప్రసాద పథకానికి ఇటువంటి విరాళాలు ఎంతో తోడ్పడుతున్నాయని వారు పేర్కొన్నారు.



విరాళం సమర్పించిన అనంతరం, దాత దంపతులకు దేవస్థానం తరపున ప్రత్యేక దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఆలయ సంప్రదాయాలు, మర్యాదల ప్రకారం వేద పండితులు శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం స్వామివారి శేష వస్త్రంతో దాతలను ఘనంగా సత్కరించి, సింహాద్రి అప్పన్న వారి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, సింహగిరికి నిత్యం విచ్చేసే వేలాది మంది భక్తులకు అన్నప్రసాదం అందించడం దేవస్థానం యొక్క ముఖ్యమైన సేవా కార్యక్రమమని తెలిపారు. అభిలాష్, దివ్య దంపతుల వంటి దాతలు ముందుకు వచ్చి సహకరించడం ఇతర భక్తులకు కూడా స్ఫూర్తిదాయకమని, ఇలాంటి దాన కార్యక్రమాలు సమాజంలో సేవాభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

## 66 వార్డ్ లో పండగ వాతావరణంలా పెన్షన్ లు పంపిణీ



**గాజువాక :పెన్ పవర్ ,డిసెంబర్ 31**
జి వి యం సి 66వార్డ్ లో అవ్వ, తాతల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఒక్కరోజు ముందుగానే ఇంటింటికి వెళ్లి పెన్షన్ ఇవ్వటం జరిగింది, ప్రతి ఒక్కరు కళ్ళల్లో ఆనందంతో పాటు కొత్త సంవత్సర అడుగు పెడుతున్నందుకు, రాష్ట్రానికి పెద్దకొడుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, గాజువాక ముద్దుబిడ్డ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు , శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు కి ప్రతి ఒక్క అవ్వ తాతలు నూతన సంవత్సర శుభాకాంక్షలు కూడా చెబుతున్నారు. ఇది సుపరిపాలన ప్రభుత్వం, సంక్షేమం, అభివృద్ధి, ప్రజల భద్రత, యువత భవిష్యత్తు, ఆలోచించి పనిచేస్తున్న ఈ కూటమి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు, 66వ వార్డు కార్యవర్గం , వివిధ అనుబంధ సంఘ నాయకులు, గోమాడ వాసు, ఎండి మూర్తిజ్, లక్ష్మణరావు, మహమ్మద్ భాష, పెంటకోట పవన్ కుమార్, తారకేష్, బుజ్జి, నాయుడు, సాయిరాం, రమణ, మహమ్మద్ షబ్బీర్, వెంకటలక్ష్మి, పద్మ, మహిళా సోదరీమణులు, సీనియర్ నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని , టిడిపి శ్రేణులు సచివాలయం హెల్పర్స్ కి అందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేస్తూ ధన్యవాదాలు తెలియజేశారు .

## పింఛన్ల ద్వారానే వృద్ధులకు మెరుగైన జీవితం

ముంచంగిపుట్టు మండల టీడీపీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 31.**పింఛన్ల ద్వారానే వృద్ధులకు మెరుగైన జీవితం ఉంటుందని మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ (సంధ్య) అన్నారు. మండలంలోని కించాయిపుట్టు పంచాయతీ, పాతముంచంగిపుట్టు గ్రామంలో సామజిక పెన్షన్ల పంపిణి కార్యక్రమంలో పార్టీ నాయకులతో కలిసి పాల్గొని పెన్షన్ల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ.. నూతన ఏడది ఎన్టీఆర్ భరోసా పింఛన్ దారులకు మంచి జరగాలని ఒకరోజు ముందే పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. వృద్ధులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారంతా సామాజిక పెన్షన్ల ద్వారానే మెరుగైన జీవనం పొందగలుగుతున్నారని, పెన్షన్ సౌకర్యం లేకపోతే చాల కుటుంబాల్లో వృద్ధులను, వికలాంగులను కుటుంబానికి దూరంగా ఉంచే పరిస్థితి ఏర్పడేవని, వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సామాజిక పెన్షన్లను భారీ ఎత్తున పెంచారన్నారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా 4వేల నుంచి 10 వేల వరకు సామాజిక పెన్షన్లు ఇస్తూ పేదలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందన్నారు. పెన్షన్లతో పేద కుటుంబాల్లో సంతోషాలు వెల్లివిరుస్తుందన్నారు. పెన్షన్ దారులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు సూర్యనారాయణ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలతో




విశాఖనగర మేయర్ పీలా శ్రీనివాసరావు

విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 31:సోదర సోదరీమణులారా ! మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 2025 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2026 నూతన సంవత్సరంనకు ఆహ్వానం పలుకుతున్న సందర్భంగా మీ అందరికీ ముందస్తు హృదయపూర్వక నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు మేయర్ గా నేను పదవిని చేపట్టిన నాటి నుండి నాతో పాటు 97 వార్డు కార్పొరేటర్లతో కలిసి విశాఖ నగరాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ నగర ప్రజలకు అవసరమగు మౌలిక సదుపాయాలు కల్పించడం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా మెరుగైన సేవలు అందించడం జరుగుచున్నవని తెలియజేస్తున్నాను. 2025 లో సాధించిన ప్రగతిని, లక్ష్యాలను మననం చేసుకుంటూ, లోపాలను సవరించుకొని 2026 లో విశాఖ నగర సమగ్ర ప్రగతిని నిర్దేశించుకుని లక్ష్యసాధనకు సమిష్టిగా కృషి చేస్తామని తెలియపరుచుచున్నాను. విశాఖ నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు నగరంలో అన్ని వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది. మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో ప్రస్తుతం ఉన్న 8 జోనులను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 10 జోనులుగా అనగా భీమునిపట్నం జోన్, మధురవాడ జోన్, ఈస్ట్ జోన్, నార్త్ జోన్, సౌత్ జోన్, వెస్ట్ జోన్, పెందుర్తి జోన్, గాజువాక జోన్, అగనంపూడి జోన్, అనకాపల్లి జోనులుగా పునర్వ్యవస్థీకరణ చేస్తూ 1వ తేదీ జనవరి 2026 నుండి ఆయా జోనులలో కార్యకలాపాలు, సేవలు ప్రజలకు అందించడం జరుగునని తెలియపరచుచున్నాను.

జీవిఎంసీ అభివృద్ధి పనులలో భాగంగా 2024-25 సంవత్సరంలో జీవిఎంసీ పరిధిలో 338.92 కోట్ల అంచనాలతో 1628 పనులను చేపట్టగా 1303 పనులను 221.22 కోట్లతో పూర్తి చేయగా మిగిలినవి వివిధ దశలో ఉన్నవి. 2025-26 సంవత్సరంలో 657.39 కోట్ల అంచనాలతో 1667 పనులను చేపట్టగా 486 పనులను 82.75 కోట్లతో పూర్తి చేయగా మిగిలినవి వివిధ దశల్లో ఉన్నవి.

యోగాంధ్ర 2025: భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో విశాఖ వేదికగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం 2025 జూన్ 21న ఆర్కే బీచ్ ప్రాంతంలో యోగాంధ్ర పేరుతో ఒక భూమి, ఒక ఆరోగ్యం కోసం యోగ అనే నేపథ్యం గా నిర్వహించిన కార్యక్రమం ప్రపంచ స్థాయి గుర్తింపుని పొంది విజయవంతంగా ముగిసింది. ఆంధ్రప్రదేశ్ అంతటా నెల రోజులపాటు ప్రజలు, యోగ ప్రియులు విరివిగా యోగా శిక్షణలో పాల్గొనగా ఒక్క విశాఖ నగరంలోనే 3 లక్షలకు పైగా యోగ దినోత్సవం నాడు ప్రజలు విశాఖ తీర ప్రాంతంలో పాల్గొనగా ప్రపంచ స్థాయి గుర్తింపుని దక్కించుకుంది. ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహణకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన పాత్ర పోషించిందని సగర్వంగా తెలియజేసుకుంటున్నాను.

భాగస్వామ్య శిఖరాగ్ర సమావేశం 2025: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యంగా.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) సహకారంతో దేశీయ, ప్రపంచ పెట్టుబడిదారులకు ప్రాధాన్యత గల పెట్టుబడి గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ ను ప్రదర్శించే లక్ష్యంతో 2025 నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ మైదానం నందు భాగస్వామ్య శిఖరాగ్ర సమావేశం-2025 నిర్వహించింది. ఈ సమావేశానికి జీవిఎంసీ 64 కోట్ల 88 లక్షల అంచనా వ్యయంతో నగరంలో సుమారు 240 పనులు అనగా రోడ్లు, ఫుట్పాతులు, మ్యూరల్ ఆర్ట్స్, పెయింటింగ్, పచ్చదనం, అందమైన మొక్కలు, ట్రాఫిక్ ఐలాండ్స్, జంక్షన్ల మెరుగుదలలు, నీటి ఫౌంటెన్లు మొదలగు సుందరీకరణ పనులను జీవిఎంసీ చేపట్టి సమావేశం విజయవంతం కావడానికి ప్రధాన భూమికగా నిలిచిందని తెలియజేస్తున్నాను.

యూన్యూటీ రోడ్ల అభివృద్ధి: విశాఖ నగర అభివృద్ధి దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ మేరకు విశాఖ నగరంలో జీవిఎంసీ పి.పి.పి. హెచ్.ఏ.ఎమ్ క్రింద 306.95 కోట్ల ఖర్చుతో 88.35 కిలోమీటర్ల రోడ్ల అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రతిపాదించబడింది. ఈ ప్రాజెక్టు ఒక సంవత్సరం నిర్మాణ కాలం మరియు 10 సంవత్సరాల ఓ & ఎమ్ వ్యవధిని కలిగి ఉంటుంది. ఈ ప్రాజెక్టు కు ఏ పి యు ఐ ఏ ఎం ఎల్ అభివృద్ధి కాలంలో స్వతంత్ర ఇంజనీర్ గా ప్రాజెక్టు మానిటరింగ్ అండ్ ఇంప్లిమెంటేషన్ మేనేజ్మెంట్ సర్వీసెస్ గా వ్యవహరిస్తుంది. ప్రభుత్వానికి పరిపాలన మంజూరుకు ప్రాజెక్టు ప్రతిపాదన ప్రక్రియలో ఉంది.

అలాగే విశాఖ నగరంలో ప్రజలకు, వాహనాల రాకపోకలకు, ప్రజా ఆరోగ్యానికి, ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పించే దిశగా జీవిఎంసీ కమిషనర్ వినూత్న ఆలోచనలతో ఆపరేషన్ లంగ్స్, ఈట్ రైట్ క్యాంపెయిన్ ద్వారా షీ టీమ్స్, పైలట్ ప్రాజెక్టుగా "ప్రాజెక్ట్ సారథి" అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఏఐ ఆధారిత సమగ్ర ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ ఐటిఎంఎస్ సిస్టం కార్యక్రమాలు ప్రవేశ పెట్టడం జరిగింది. ఆపరేషన్ లంగ్స్ ద్వారా నగరంలో గల లేఅవుట్ ఓపెన్ స్పేసెస్ లో పార్కు స్థలాలు ఆక్రమణకు గురికాకుండా 17 ఆస్తులను కాపాడి, 330 ఆస్తులకు ఫెన్సింగ్ వేసి రక్షణ కల్పించడం జరిగింది. రోడ్లను, జంక్షన్లను, ఫుట్పాతులను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న తాత్కాలిక దుకాణాలు ఆపరేషన్ లంగ్స్ 2.0 లో భాగంగా 6240 ఆక్రమణలను తొలగించి ప్రజలకు, వాహనాల రాకపోకలకు, ట్రాఫిక్ నియంత్రణకు సులభతరం చేయడం జరిగింది.

ఈట్ రైట్ క్యాంపెయిన్ కింద 16 ప్రత్యేక (ఎంజీఎంఎం) టీమ్స్ ను ఏర్పాటు చేసి హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార పరిశుభ్రత, ప్రమాణాలు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ (రాఖీ) వస్తువుల వినియోగంపై 1466 తనిఖీలు నిర్వహించి 1007 కేసులు నమోదు చేసి 7 లక్షల 7 వేల రూపాయలు జరిమానాలు విధించడమైనది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు వినియోగిస్తున్న దుకాణాలపై 2727 కేసులు నమోదు చేసి 13 లక్షల 26 వేలరూపాయలు, వ్యర్థాలు బహిరంగంగా పడవేసిన 3,786 దుకాణాల పై 18 లక్షల 57 వేల రూపాయలు జరిమానా విధిస్తూ వారికి అవగాహన కల్పించడమైనది.

స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లు: విశాఖ నగరంలో వీధివిక్రయదారుల కొరకు, ఎస్ హెచ్ జి మహిళల జీవనోపాధిని మెరుగుపరుచుటకు ప్రస్తుతం మూడు స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లను మధురవాడ జోన్, ఆర్ఆర్ సెంటర్ సమీపంలో సౌత్ జోన్ సెంట్రల్ పార్కు సమీపంలో, గాజువాక జోన్ దువ్వాడ ఫ్లై ఓవర్ వద్ద 14 కోట్ల అంచనా వ్యయంతో మాడ్యులర్ కంటైనర్ మోడల్ లో అన్ని మౌలిక సదుపాయాలతో 250 వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేయబడుతున్నాయి.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ కనెక్టివిటీ రోడ్లు అనుసంధానం కొరకు నాలుగు ప్రధాన రహదారులను బంగ్లామెట్ల జంక్షన్ నుండి భీమిలి పోలీస్ స్టేషన్ వరకు 4.60 కి.మీ, అంబేద్కర్ జంక్షన్ నుండి జీరుపేట జంక్షన్ వరకు 1.30 కి.మీ, వేడుగుంట నుండి పినగాడి వరకు 3.30 కి.మీ, వేపగుంట నుండి జుత్తాడ వరకు 6.50 కి.మీ పొడవుతో సుమారు 71 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించడమైనది.

వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లు: విశాఖ నగరంలో ఉద్యోగాలు చేస్తున్న మహిళల సౌకర్యం, రక్షణ దిశగా గాజువాక, మధురవాడ, ముడసర్లోవ ప్రాంతాలలో ప్రత్యేక సహాయ రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి పథకం (ఎస్ఏఎస్సీఐ) కింద 172 కోట్ల వ్యయంతో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ లను నిర్మాణానికి శ్రీకారం చుట్టడమైనది.

15వ ఆర్థిక సంఘం నిధులతో నగరంలో వాయు నాణ్యతను మెరుగుపరచడం, వివిధ ప్రదేశాల్లో 20 ఎండ్ టు ఎండ్ రోడ్లు వేయడం, 14 ట్రాఫిక్ జంక్షన్లను మెరుగుపరచడం, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ వంటి 32 పనులను 129 కోట్ల 25 లక్షల తో చేపట్టబడినవి. 222 కోట్లతో 11 నీటి సరఫరా, 4 మురుగునీటి రీసైక్లింగ్, 2 పారిశుధ్యం, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, 3 నీటి వనరుల పునరుద్ధరణ మొదలగు 20 పనులు చేపట్టబడున్నవి. 94 కోట్ల 41 లక్షలతో అగనంపూడి నుండి అనకాపల్లి హెడ్ వాటర్ వర్క్స్ వరకు, అగనంపూడి నుండి నరవ వరకు శుద్ధి చేసిన మంచినీటి సరఫరా పైప్ లైన్ పనులు, అగనంపూడి (2200 ఖా +ంది=) నుండి నరవ వరకు 800 వీవీ వ్యాసం గల ఐఐ x 7 పైప్ లైన్ వేయు పనులు పురోగతిలో ఉన్నవి. పద్మనాభపురం నుండి హనుమంతవాక వరకు పైప్ లైన్ పని ప్రారంభ దశలో ఉన్నది. బీనీట్ సరఫరా ప్రాజెక్టులలో కొనసాగుతున్న పనులలో భాగంగా ఉత్తర పశ్చిమ నియోజకవర్గాలలో 447 కోట్ల 62 లక్షలతో-ఎండీ నిధులతో 24x7 మంచినీటి సరఫరా పథకం పని చేపట్టగా 75 శాతం పని పూర్తయినది.

అమృత్ 2.0 పథకంలో భాగంగా మంచినీటి సరఫరా అభివృద్ధి కొరకు 27 ప్రాజెక్టులు 356 కోట్ల 42 లక్షలతో చేపట్టగా, 4 ప్రాజెక్టు పనులు పూర్తయినవి. మిగిలినవి వివిధ దశలలో ఉన్నవి. అమృత్ 2.0 పథకంలో భాగంగా భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ అభివృద్ధి కొరకు 296 కోట్ల 68 లక్షలతో రెండు ప్రాజెక్టు పనులు చేపట్టగా వివిధ దశల్లో ఉన్నవి.

వీధి దీపాల నిర్వహణ: జీవిఎంసీ అన్ని వార్డులలో 1 లక్ష 18 వేల ఎల్ఈడీ వీధి దీపాలు ఉండగా, వివిధ జోన్ లలో విస్తరించబడిన ప్రాంతాల్లో 10,545 వీధి దీపాలు ఏర్పాటుకు 6 కోట్ల 71 లక్షల అంచనాలతో పనులు చేపట్టబడింది. అందులో జీవిఎంసీ నందు వివిధ ముఖ్యమైన రహదారులల్లో ఉన్న ఆధునిక విద్యుత్ దీపాల యొక్క 70 కిలోమీటర్ల మేర పొడవున భూగర్భ కేబుల్స్ స్థానంలో కొత్త కేబుల్స్ వేయుటకు 9 కోట్ల 84 లక్షల అంచనాలతో పనులు ఆమోదించబడినవి.

నీటి సరఫరా విభాగం: విశాఖ నగరం 681.96 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న అన్ని ప్రాంతాలలో గల 22.97 లక్షల ప్రజలకు సమృద్ధిగా తాగునీరు సరఫరా చేయబడుతుంది. త్రాగునీరు మరియు పారిశ్రామిక వినియోగాల కోసం నగరానికి రోజుకి సుమారు 87 వీ+ఐ నీటిని 7 ప్రధాన నీటి వనరుల ద్వారా సరఫరా చేయబడుచున్నది. జీవిఎంసీ విలీన ప్రాంతాల్లో 219 పైలెట్ వాటర్ సప్లై స్కీములు ఉన్నాయి. 98 వార్డుల్లో అదనంగా 8224 హ్యాండ్ బోర్ వెల్స్ ద్వారా నీటి వినియోగం జరుగుచున్నది. ప్రతిరోజు 45 నుండి 60 నిమిషాల వరకు కుళాయిల ద్వారా, బోర్ వెల్స్, ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా చేయబడుచున్నదని తెలియజేయుచున్నాను.

నూతన ప్రాజెక్టు పనుల ప్రతిపాదనలు: జోన్ 2లో (మధురవాడ, ముడసర్లోవ) 85 మీణ నీటి సరఫరా అభివృద్ధికి 595 కోట్లతో పనులు ప్రతిపాదించడమైనది. మధురవాడ భూగర్భ మురుగునీటి సౌకర్యం కొరకు 553 కోట్లతో వ్యయంతో డిపిఆర్ ను ప్రభుత్వానికి ఆమోదం కోసం పంపడమైనది. భీమిలి వద్ద 8 ఎకరాల విస్తీర్ణంలో పిపిపి మోడల్ లో 15 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంటు, స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పరిశీలించబడినవి.

హార్టికల్చర్ విభాగం: జీవిఎంసీ పరిధిలో 24 లక్షల వృక్షాలు నాటబడి, 133 కిలోమీటర్ల రోడ్డు సెంట్రల్ మీడియన్ లు, 172 ఉద్యానవనాలు, పార్కులతో విశాఖ నగరం 32 శాతం పచ్చదనం అభివృద్ధి చెంది ఉన్నది. 2025-26 సంవత్సరంలో మొత్తం 1282 ఖాళీ స్థలాల్లో 740 ఖాళీ స్థలాలను గ్రీన్ పార్కులుగా అభివృద్ధి, స్థానిక జాతి మొక్కలతో పాటు పిల్లల ఆట స్థలాలు ఏర్పాటు చేయడమైనది. 200 పార్కులు, 72 ట్రాఫిక్ ఐలాండ్స్, 48 కిలోమీటర్లు గ్రీన్ బెల్ట్, 133 కిలోమీటర్ల రోడ్డు సెంటర్ మీడియన్స్, సైడ్ మీడియన్స్, ఫౌంటెన్ సిస్టంతో బీచ్ ఫ్రంట్ పార్కులతో నగరంలో పచ్చదనం అభివృద్ధి చేయబడినది.

పట్టణ సామాజిక అభివృద్ధి విభాగం (యుసిడి):
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కొరకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మహిళల ఆర్థిక బలోపేతానికి తగిన కార్యక్రమాలు అయిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, ఏపీ టిడ్కో పిఎంఎవై (అర్బన్), వన్ సెంట్ హౌసింగ్, స్వయం సహాయక సంఘాల ఆర్థిక బలోపేతం, బ్యాంకు లింకేజీ, ప్రధానమంత్రి స్వానిధి యోజన పథకం, పీఎం విశ్వకర్మ యోజన, ఓపెన్ నెట్వర్క్ ఆఫ్ డిజిటల్ కామర్స్, పట్టణ నిరాశ్రయుల ఆశ్రయాలు, డిజిటల్ లక్ష్మి, మహిళాశక్తి, లీప్ (లీడర్షిప్ అండ్ ఎంట్రప్రెన్యూర్షిప్ ఆక్సిలేషన్ ప్రోగ్రాం) కార్యక్రమం, స్ట్రీట్ వెండర్స్, తృప్తి క్యాంటీన్లు, ఉమెన్ ఫర్ ట్రీస్, పీఎం సూర్య ఘర్, హోం స్టే, అక్షర ఆంధ్ర, స్మైల్ అమృత మిత్ర వంటి కార్యక్రమాలు జీవిఎంసీ ద్వారా అమలు చేయడం జరుగుచున్నవని తెలియపరుచుచున్నాను. 2025-26 సంవత్సరం గాను వీధి విక్రయదారుల కొరకు సర్వే నిర్వహించి 18 వేల మంది వీధి వ్యాపారులను గుర్తించడం జరిగింది.

అన్న క్యాంటీన్లు: 3 కోట్ల 33 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 25 అన్న క్యాంటీన్లను పునరుద్ధరణ జరిపి సెప్టెంబర్ 2024 నుంచి 4 డిసెంబర్ 2025 వరకు మొత్తం 91 లక్షల 84 వేల మంది ప్రజలు అన్న క్యాంటీన్ ద్వారా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. అలాగే అన్న క్యాంటీన్లను కమిషనర్ తో సహా జీవిఎంసీ అధికారులు నిత్యం పర్యవేక్షిస్తూ నిర్వహణను గమనిస్తూ ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం ద్వారా మరింత సమర్థవంతమైన నిర్వహణ జరుగుచున్నది, సగటున రోజుకి 25,727 మంది ప్రజలు అన్న క్యాంటీన్ లు వినియోగించుకుంటున్నారు.

ప్రజారోగ్య విభాగం: విశాఖ నగర ప్రజల సహకారం, పారిశుధ్య కార్మికులు, జీవిఎంసి యంత్రాంగ విశేష కృషితో స్వచ్ఛ సర్వేక్షణ్ 2024 వ సంవత్సరమునకు గాను జాతీయస్థాయిలో సఫాయిమిత్ర సురక్షిత్ షహర్ ప్రత్యేక కేటగిరిలో జీవిఎంసీకి ప్రథమ స్థానం దక్కింది. అలాగే +బీజ 5 స్టార్ రేటింగ్ ను మెరుగుపరచుకొని బహిరంగ మల, మూత్ర విసర్జన నియంత్రణలో, వాటర్ ప్లస్ ప్లస్ సర్టిఫికెట్ ను జీవిఎంసీ దక్కించుకుందని తెలియపరుచుచున్నాను.

కాపులుప్పాడ లో బయోమైనింగ్ పద్ధతి ద్వారా 11.32 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వ్యర్థాలను రీమెడియేట్ చేసి 33.50 ఎకరాల భూమిని పునరుద్ధరించి 2000 మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు ఉపయోగించే కార్యక్రమాలను రూపొందించి అమలు చేయడం జరుగుచున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను ప్రతి నెల మూడవ శనివారం ప్రజల భాగస్వామ్యంతో నగరంలో నిర్వహించడం జరుగుచున్నది. పారిశుధ్య కార్మికులకు యూనిఫాములను, రక్షణ, భద్రతకు వ్యక్తిగత రక్షణ పరికరాల ఉపయోగం, నిర్వహణపై స్పష్టమైన మార్గదర్శకాలతో కూడిన హ్యాండ్ బుక్ ను అందించడం జరిగినది. జీవిఎంసి ప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ సఫాయి కర్మచారిస్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా 36 వాహనాలు అందించడం జరిగింది. మాన్యువల్ స్కావెంజర్స్ లు, వ్యర్థాలను ఏరుకునేవారు మరియు వారిపై ఆధారపడిన వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ఆర్థిక సహాయం మరియు శిక్షణ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం జరుగుచున్నది. నగరంలో సీజనల్ వ్యాధులను అదుపు చేయుటకు నియంత్రణ చర్యలను చేపడుతూ నిత్యం ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుచున్నది. నగరంలో 1772 పశువులను పట్టుకొని 15 లక్షల 34 వేల రూపాయలు జరిమానాలను వసూలు చేయడం జరిగినది. వీధి కుక్కలను నియంత్రించుటకు నిత్యం యాంటీ బర్త్ కంట్రోల్ సర్జరీలు నిర్వహించడం జరుగుచున్నది. 2024-25 సంవత్సరంలో దాదాపు 6,800 పందులను కాల్చి చంపడం అయినది. 18,767 పందులను పట్టుకొని 12,020 పందులు మిగిలి ఉన్నవి. 2025 సంవత్సరంలో ఇప్పటివరకు 1,462 జననములు కాగా 1,389 మరణములు సంభవించినవి.

పట్టణ ప్రణాళికా విభాగం: పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఆన్లైన్ బిల్డింగ్ పర్మిషన్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా 2025-26 సంవత్సరమునకు 3,373 బిల్డింగ్ అప్లికేషన్లను మంజూరు చేయగా 180 కోట్ల 83 లక్షల రూపాయలు, లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ద్వారా 4,573 అప్లికేషన్లకు గాను 2,628 పరిష్కరించగా, 1,945 పరిష్కార దిశలో ఉండగా 78 కోట్ల 29 లక్షల 12 వేల రూపాయలు జీవిఎంసీ కి ఆదాయంగా చేకూరింది. బిపిఎస్ స్కీం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా డిసెంబర్ 18 నాటికి 795 బిపిఎస్ అప్లికేషన్లు స్వీకరించడం జరిగినది. అవి పరిష్కార దశలో ఉన్నవి. లిగనగరంలో 75.65 కిలోమీటర్ల పొడవున 21 మాస్టర్ ప్లాన్ రోడ్ల పనులు పురోగతిలో ఉన్నవి.

ఆర్థిక విభాగం: 2024-25 సంవత్సరంలో ఆస్తి పన్ను, ఖాళీగా పన్నుల ద్వారా సుమారు 510.32 కోట్లు జివిఎంసి కి వసూలు కాగా, 2025-26 సంవత్సరమునకు 600 కోట్ల ఆస్తి పన్నులు వసూలు లక్ష్యంగా, 2025 ఏప్రిల్ ఒకటి నుండి డిసెంబర్ 15 వరకు 357.85 కోట్లు వసూలు చేయుట జరిగినది. ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెలలో ప్రభుత్వం కల్పించిన ఎర్లీ బర్డ్ ఆఫర్ ద్వారా 5 శాతం పన్ను రాయితీని నగర ప్రజలు అధికంగా వినియోగించుకోవడం ద్వారా 161.82 కోట్లు జీవిఎంసీకి ఆదాయం చేకూరింది. నేటి వరకు నూతనముగా మరియు మదింపు చేయబడిన ఆస్తి పన్ను అసెస్మెంట్ల ద్వారా సుమారు 90 కోట్ల రూపాయలు ఆస్తి పన్ను డిమాండ్ ను జీవిఎంసీ పెంచుకొనుట జరిగినది. మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 20 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నగర అభివృద్ధికి సాధపడిన ఆస్తి పన్ను చెల్లింపుదారులను గౌరవించు నిమిత్తం గత మూడు సంవత్సరములు సకాలంలో ఎక్కువ ఆస్తి పన్ను చెల్లించిన ఉత్తమ వ్యక్తిగత ఆస్తి పన్ను దారులను, ప్రభుత్వ రంగ సంస్థలను, వయోవృద్ధులను, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లను ఎంపిక చేసి "విశాఖ ప్రగతి బంధు" పేరున సన్మానించుట జరిగినది.

జీవిఎంసీ బాల్యం విద్యా పథకంలో భాగంగా నగరంలో 30 బాల్యం విద్యా కేంద్రాలు సక్రమంగా నిర్వహించబడుచున్నవి. ప్రతి విద్యా సంవత్సరంలో 600 కు తగ్గకుండా ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి యందు నమోదుకు 3 నుండి 5 సం.ల వయస్సుగల విద్యార్థులకు విద్యను అందిస్తూ బాల్యం విద్యా కేంద్రాలను జీవిఎంసి అభివృద్ధి పరుస్తున్నదని తెలియపరుచుచున్నాను. 2025-26 విద్యా సంవత్సరంలో బాల్యం విద్యా కేంద్రాల్లో విద్యను అభ్యసిస్తున్న నలుగురు విద్యార్థులు 20 రాష్ట్రాలకు సంబంధించి 150 జిల్లాల నుండి 250 మంది మూడు నుంచి ఐదు సంవత్సరాల విద్యార్థిని విద్యార్థులతో చేపట్టిన ఈ జాతీయ స్థాయి లైవ్ కాంపిటీషన్లో విజేతలుగా నిలవడం జరిగింది.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గా+ఆ) కార్యక్రమంలో 2025 జనవరి 1 నుండి నేటి వరకు జీవిఎంసికి ప్రజల నుండి ఫిర్యాదులు/వినతులు 12,332 అందగా 11,489 పరిష్కరించబడినవి. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నవి. అంతే కాకుండా-గా+ఆ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు వస్తున్న సందర్భంగా వాటిని తగ్గించే దిశగా ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని జివిఎంసి ప్రధాన కార్యాలయం నందు నిర్వహించడం జరుగుచున్నది.

క్రీడలు విభాగం: విశాఖ సుందర బీచ్ లో ప్రజలకు, విహారయాత్రికులకు ప్రాణాలకు రక్షణ కల్పించే దిశగా కోస్టల్ బ్యాటరీ నుండి భీమిలి బీచ్, అప్పికొండ, యారాడ బీచ్ వరకు, మేఘాద్రి గెడ్డ, ముడసర్లోవ ప్రాంతాలలో 47 మంది బీచ్ లైఫ్ గార్డులను జీవిఎంసీ ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పిస్తోంది.

2025లో జీవిఎంసీ పొందిన అవార్డులు:
1) జివిఎంసి యంత్రాంగ విశేష కృషితో స్వచ్ఛ సర్వేక్షణ్ 2024 వ సంవత్సరమునకు గాను జాతీయస్థాయిలో సఫాయిమిత్ర సురక్షిత్ షహర్ ప్రత్యేక కేటగిరీలో జీవిఎంసీకి ప్రథమ స్థానం దక్కింది.
2) 47వ ఆల్ ఇండియా పబ్లిక్ రిలేషన్స్ కాన్ఫరెన్స్ లో జీవిఎంసికి మూడు ప్రతిష్టాత్మక పి.ఆర్.ఎస్.ఐ.-2025 జాతీయ అవార్డులు.
1. బెస్ట్ సి.ఎస్.ఆర్. ప్రాజెక్ట్ ఫర్ చైల్డ్ కేర్ - ప్రథమ స్థానం.
2. బెస్ట్ యూజ్ ఆఫ్ సోషల్ మీడియా ఇన్ ఎ కార్పొరేట్ క్యాంపెయిన్ ప్రథమస్థానం.
3. ఉమెన్ ఎంపవర్మెంట్ అండ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ - ద్వితీయ స్థానం. కేటగిరీలలో జాతీయ అవార్డులు జివిఎంసి కైవసం చేసుకుంది.

విశాఖ ప్రజలు, ప్రజాప్రతినిధులు, కౌన్సిల్ సభ్యుల సంపూర్ణ సహకారంతోనే జి.వి.ఎం.సి కి ఈ ఉత్తమ జాతీయ స్థాయి అవార్డులు దక్కాయని తెలియపరుచుచున్నాను.

ప్లాస్టిక్ రహిత నగరంగా, పర్యావరణహితంగా, సుందర నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు విశాఖ నగర పర్యావరణ పరిరక్షణ, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చుటకు, భావితరాలకు మంచి భవిష్యత్తును అందించుటకు జివిఎంసి యంత్రాంగం నిత్యం కృషి చేస్తుందని తెలియజేస్తున్నాను. స్వచ్ఛ భారత్ అభివృద్ధి దిశగా విశాఖ నగర అభివృద్ధికి తోడ్పాటును అందిస్తూ, ఎకో వైజాగ్ అభివృద్ధికి ముఖ్యంగా ప్లాస్టిక్ వస్తువుల నుండి విశాఖ నగరానికి విముక్తిని కలిగించేందుకు, అలాగే స్వచ్ఛ సర్వేక్షణ్ 2025లో కూడా విశాఖ నగరం ప్రథమ స్థానం సాధన దిశగా సహకరిస్తున్న ప్రజాప్రతినిధులకు, కౌన్సిల్ సభ్యులకు, ప్రజాసంఘాలకు, నివాసిత సంక్షేమ సంఘాలకు, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్లకు, సినీ, క్రీడా ప్రముఖులకు, ఎస్.హెచ్.జి. మహిళా సంఘ సభ్యులకు, ఆర్.పి.లకు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు, మరీ ముఖ్యంగా విశాఖ నగరం నిత్యం పరిశుభ్రంగా ఉండేందుకు చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు, జీవిఎంసీ అధికారులకు, ఉద్యోగులకు, సహకరిస్తున్న విశాఖపట్నం నగర ప్రజలకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ తరఫున నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# కూటమి పాలనలో హామీల అమలు

* సుస్థిర పాలనకు చంద్రబాబు నాయకత్వం
* టిడిపి విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్

విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 31:జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టిడిపి విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుస్థిరమైన, అభివృద్ధి దిశగా సాగే పాలన అందిస్తున్నారని, దీనికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంపూర్ణ సహకారం అందుతోందన్నారు. ఎన్ని కల ముందు ప్రకటించిన "సూపర్6" పథకా లను అమలు చేస్తున్నామని తెలిపారు. ఇందు లో ఎన్టీఆర్ భరోసా, తల్లికి వందనం, మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం, దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం, పెన్షన్ ఎక్కడైనా పొందే వెసులుబాటు, అన్నదాత సుఖీభవ, దీపం2, మత్స్యకార భరోసా, నేతన్నలకు ఉచిత విద్యు త్ వంటి కీలక పథకాలు ఉన్నాయన్నారు. అలాగే ఆటో డ్రైవర్ల సేవలు, అన్నా క్యాంటీన్లు, గీతా కార్మికులకు 10 శాతం దుకాణాల కేటా యింపు, ఎస్సీ వర్గీకరణ, స్వర్ణకారులు మత్స్య కార కార్పొరేషన్ల ఏర్పాటు, మైనారిటీలకు మద్దతు, పాస్టర్లు, ఇమాములు, పురోహితులు, నాయి బ్రాహ్మణులు, జూనియర్ లైన్లకు గౌరవ వేతనాలు, మహిళలకు కుట్టు మిషన్లు, డీఎస్సీ, కానిస్టేబుల్ నియామకాలు, అంగన్వాడీ కార్యకర్త మాల బలోపేతం, బాలింతలకు బేబీ కిట్ల పంపిణీ వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నా యని వివరించారు.గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసిన రహదారులన్నీ మరమ్మతులు చేపట్ట మని, సీబజ సదస్సుల ద్వారా రాష్ట్రానికి భారీ పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని తెలిపారు. గూగుల్ డేటా సెంటర్, కాగ్నిజెంట్ వంటి ప్రము ఖ సంస్థలు రాష్ట్రానికి రావడంతో సుమారు 16 లక్షల ఉద్యోగావకాశాలు కలుగుతాయని చెప్పా రు. ప్రపంచం మొత్తం విశాఖపట్నం వైపు చూస్తోందని పేర్కొన్నారు.భ్రష్టాచారంపై కఠిన చర్యలు తీసుకుంటూ పరకా మణిని భ్రష్టు పట్టించామని, దేవాలయాల్లో నిత్య అన్నదానా లు ప్రారంభిస్తున్నామని తెలిపారు. "మెగా ఆంధ్ర" నిర్మాణమే లక్ష్యమని, కర్నూలులో జరిగిన ప్రధానమంత్రి సభ ఘనవిజయం సాధించిందన్నారు.పార్టీ బలోపేతానికి నిరంత రం కృషి చేస్తామని, రానున్న జివిఎంసీ ఎన్నిక ల్లో కూటమి జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర మీడియా కోఆర్డి నేటర్ బైరెడ్డి పోతన రెడ్డి, టిడిపి సీనియర్ నా యకులు అక్కరమాని వెంకట్రావు, విశాఖ పార్ల మెంట్ ఉపాధ్యక్షులు బొట్టా వెంకటరమణతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.




# వికలాంగునికి 12వేలు ఆర్థిక సహాయం చేసిన టిడిపి మండల అధ్యక్షురాలు

ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 31.మండలంలో గల సిర్లిమెట్ట గ్రామానికి చెందిన దివ్యాంగుడు వంతాల చిట్టిబాబుకు సదరం సర్టిఫికెట్ నిమిత్తం 12 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ముంచంగిపుట్టు మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ (సంధ్య) అందజేశారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం ఆసుపత్రిలో చిట్టిబాబుకు సదరం సర్టిఫికెట్ నిమిత్తం వైద్య పరీక్షల కొరకు సుమారు 290 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలోనే రాకపోకలకు ఆర్థిక సహాయం అందించానన్నారు. చిట్టిబాబు అనాథగా ఉంటూ కుటుంబ పరిస్థితులు బాగులేదని, అతని అన్నీ విధాలుగా ఆదుకుంటామని ఆమే అన్నారు. చిట్టిబాబుకు ఆర్థిక సహాయం చేసిన టిడిపి అధ్యక్షురాలు సన్యాసమ్మకు వారి కుటుంబ సభ్యులు, ఆ ప్రాంత వాసులు కృతజ్ఞతలు తెలిపారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:editorpenpower@gmail.com

## జనార్ధన స్వామి ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబుకు ఘన సన్మానం



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 31;** నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారి పాలకమండలి అధ్యక్షుడు బైరిశెట్టి రాంబాబును ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు, గ్రామంలోని మహిళలు ఘనంగా సత్కరించారు. పాలకమండలి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి జనార్ధన స్వామి ఆలయ అభివృద్ధికి రాంబాబు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని అన్నారు. చరిత్రలో కనీ,విని ఎరుగని రీతిలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు నిర్వహించడం పట్ల వారంతా ప్రశంసలు కురిపించారు. పూలమాల, దుశ్శాలువా, జ్ఞాపికలను బహుకరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో, కామవరపు శర్మ, నార్కెడిమిల్లి వెంకన్న బాబు, తోరాటి శివ, డి సత్యలక్ష్మి, చిన్నం సుబ్బలక్ష్మి, చేకూరి పద్మ, అనుసూరి నాగరత్నం, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు

## పేదల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది.

**ఎంపీ హరీష్ మాధుర్**



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 31:**నిరుపేదల కళ్ళల్లో ఆనందం, వారి సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, ఏపీ బిసి కోఆపరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావులు అన్నారు. బుధవారం మండలంలోని జొన్నాడ సెంటర్ లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ విగ్రహానికి ముందుగా పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ వారు లాంచనంగా ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు ముందుగా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రొత్త సంవత్సరం నేపథ్యంలో ఒక రోజు ముందే పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కొత్తపేట నియోజకవర్గంలోనే 42,182 మందికి సామాజిక, ఆర్థిక భద్రత కోసం పింఛన్లు అందిస్తున్నామని ఆయన అన్నారు. మొత్తం నియోజకవర్గానికి సంబంధించి రూ. 18.40కోట్ల రూపాయలు (18,40,27000) పంపిణీ జరుగుతుందన్నారు. పింఛన్ల పంపిణీతో పేదల జీవితాలకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నామని వ్యాఖ్యానించారు. ఈ నెల నూతనంగా కొత్తపేట నియోజకవర్గంలో మొత్తం 59 నూతన పింఛన్లను అందించడం జరుగుతుందని తెలిపారు. అందులో 57 స్పౌజు పింఛన్లు, 2 సికెడి పింఛన్లు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ.రాజు, డిసి అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, సర్పంచ్ కట్ట శ్రీనివాసరావు,మండల టిడిపి అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, నేతలు అయినవిల్లి సత్తిబాబు గౌడ్, తాడి శ్రీనివాసరెడ్డి, గొడవర్తి బాబి, సొసైటీ చైర్మన్లు మేడపాటి రామారెడ్డి, వంటిపల్లి సతీష్ కుమార్,ఈదల నల్లబాబు, ఇంచార్జ్ కార్యదర్శి కృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలకు ముద్రగడ స్వగృహంలో భారీ ఏర్పాట్లు.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 31:** నూతన సంవత్సర వేడుకలకు మాజీ మంత్రి, రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు,ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు ప్రత్తిపాడు, జగ్గంపేట, పిఠాపురం నియోజకవర్గాలతోపాటు గత ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముద్రగడ అభిమానులు కిర్లంపూడి భారీగా తరలి రానుండడంతో స్వయంగా మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, పత్తిపాడు నియోజకవర్గం వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు మండల కేంద్రంమైన కిర్లంపూడి ముద్రగడ నివాసంలో దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వస్తున్న వైసిపి నాయకులకు, కార్యకర్తలకు, తమ అభిమానులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

## నూతన సంవత్సర వేడుకలు కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుకోవాలి.

**-చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు**



**కిర్లంపూడి, పెన్ పవర్ 31:** నూతన సంవత్సర వేడుకలు ఇంటిల్లపాది కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుకోవాలని ప్రత్తిపాడు మండల ప్రజలకు,యువతకు ఎస్సై లక్ష్మీకాంతం విజ్ఞప్తి చేశారు. బుధవారం సాయంత్రం ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎస్సై, లక్ష్మీకాంతం మాట్లాడుతూ 2026 నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా, బైకులపై సైలెన్సర్ తొలగించి తిరిగినా , మద్యం సేవించి వాహనాలు నడిపినా, అల్లరి చేస్తూ రోడ్ల మీద తిరిగినా చట్ట ప్రకారము కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. చట్టాన్ని గౌరవించి జిల్లా ఎస్పీ ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. రోడ్డు మధ్యలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం నిషేధించడం జరిగిందన్నారు. నూతన సంవత్సర వేడుకల్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవడమే కాకుండా,నూతన సంవత్సర కాలమంతా సుఖశాంతులతో ప్రతి ఒక్కరూ ఉండాలని ఈ సందర్బంగా ఎస్సై,లక్ష్మీకాంతం తెలియజేసారు.

## జగన్నాథపురం ఉప్పుటేరులో రెండు రోజుల బోట్ రేసింగ్ ర్యాలీ

**జనవరి నెలాఖరులో ప్రతిష్టాత్మకంగా నిర్వహణ**

**ఏర్పాట్లను పరిశీలించిన ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ**




**కాకినాడ పెన్ పవర్, డిసెంబర్ 31:**కాకినాడ నగరంలోని జగన్నాధపురం వద్ద ఉప్పుటేరులో జనవరి నెలాఖరులో రెండు రోజుల పాటు ప్రతిష్టాత్మకంగా బోట్ రేసింగ్ ర్యాలీ నిర్వహించనున్నట్లు కాకినాడ నగర పాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఉదయం నగర పాలక సంస్థ అధికారులతో కలిసి జగన్నాధపురం వద్ద రెండు వంతెనల మధ్య ఉన్న పార్కు ప్రాంగణాన్ని ఇన్‌చార్జ్ కమిషనర్ సందర్శించారు. అక్కడ జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం ఎన్టీఆర్ బ్రిడ్జి మీదుగా చంద్రిక థియేటర్ వైపు ఉన్న వంతెన వరకు పరిసరాలను నడుచుకుంటూ పరిశీలించి, చేపట్ట వలసిన అభివృద్ధి పనులపై ఎస్.ఈ. పి. వెంకట్రావుతో చర్చించారు. తదనంతరం జగన్నాధపురం వంతెనపైకి చేరుకొని, రెండు వంతెనల మధ్య బోట్ రేసింగ్ ర్యాలీ నిర్వహణకు అనువైన ప్రదేశాన్ని పరిశీలించారు. ర్యాలీ వీక్షణ ఏర్పాట్లు, భద్రతా చర్యలు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించి, తక్షణమే చేపట్టాల్సిన కార్యాచరణపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ, సంక్రాంతి పండగను పురస్కరించుకొని జనవరి నెలాఖరిలో రెండు రోజుల పాటు బోట్ రేసింగ్ ర్యాలీని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. నగర ప్రజలతో పాటు పర్యాటకులను ఆకర్షించేలా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, ఎస్.ఈ. పి. వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డా. పృధ్వీచరణ్, డీఈ కనకరావు, ఆదినారాయణ, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో కాకినాడలో ట్రాఫిక్ ఆంక్షలు

**తాగి డ్రైవింగ్,స్టంట్స్‌కు నోం నిబంధనలు**

**ఉల్లంఘిస్తే వాహనాలు సీజ్**

**వాహనదారులకు అవగాహన కల్పించిన కాకినాడ పోలీసులు**



**కాకినాడ పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 31:**
నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కాకినాడ పట్టణంలో శాంతిభద్రతలు, రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని వాహనదారులకు ట్రాఫిక్ ఆంక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కాకినాడ పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని స్పష్టం చేశారు. ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ పూర్తిగా నిషేధమని తెలిపారు. రాష్ అండ్ నెగ్లిజెంట్ డ్రైవింగ్, మాడిఫైడ్ సైలెన్సర్ల వినియోగం చేయరాదని హెచ్చరించారు. అలాగే వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ మాట్లాడకూడదని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు జారీ చేసిన నంబర్ ప్లేట్లను మాత్రమే వాహనాలపై వినియోగించాలని తెలిపారు. పైన పేర్కొన్న ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులపై మోటార్ వాహనాల చట్టం (ఎంవీ యాక్ట్) ప్రకారం కేసులు నమోదు చేసి, సంబంధిత వాహనాలను సీజ్ చేస్తామని పోలీసులు హెచ్చరించారు. ఈ అవగాహన కార్యక్రమంపై వాహనదారులు, పాదచారులు కాకినాడ పోలీసులను హర్షధ్వానాలతో అభినందించారు. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు ట్రాఫిక్%--%1 ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేస్తే ఎల్లప్పుడూ గుర్తింపు..




**కాట్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 31:**
విధి నిర్వహణలో ఉద్యోగులు అంకిత భావంతో పని చేస్తే ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటారని మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వర రావు పేర్కొన్నారు,కాట్రేనికోన గ్రంధి నాగేశ్వర రావు కళ్యాణ మండపంలో ఎంపీపీ కోలాటి సత్యవతి అధ్యక్షతన కాట్రేనికోన ఎంపిడిఓ ఎస్ వెంకట చలం స్వచ్ఛంద పదవీ విరమణ సన్మాన సభ నిర్వహించారు,ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జడ్పీటీసీ నేల కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణమని,శేష జీవితం ఆనందంగా గడపాలన్నారు, కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ మాట్లాడుతూ ఎవరిని ఇబ్బందులు పెట్టకుండా చిరు నవ్వుతో మాట్లాడుతూ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు,అదికారులకు,సమాధానం చెప్పారన్నారు,ముందుగా కాట్రేనికోన మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి ఎంపిడిఓ ఎస్ వెంకట చలం కుటుంబ సభ్యులను,డోలు సన్నాయి వాయిద్యాలతో ప్రజా ప్రతినిధులు అదికారులు,సచివాయం సిబ్బంది, అబిమానుల కళ్యాణ మండలానికి తీసుకు వచ్చారు,ప్రముఖల సమక్షంలో ఎంపిడిఓ ఎస్ కామేశ్వరి వెంకట చలం, దంపతులను శాలువాతో సన్మానించారు,ఈ కార్యక్రమలలో తహసిల్దార్ వి రవి కిరణ్,ఎస్ఐ అవినాష్ ఎంపిడిఓ లు బి మమత,దీక్షితులు, నాయకులు నడింపల్లి సుబ్బరాజు,నల్లా నరసింహ మూర్తి,సానబోయిన నాగేశ్వర రావు,ఆకాశం శ్రీనివాస్,సర్పంచ్ లు వంకా ఏడుకొండలు చలగల్ల వెంకట లక్ష్మి,నాతి అలివేలు,చెల్లి సురేష్,
మల్లాడి వీర బాబ్జి,గెద్దడి ఈశ్వరి, అధికారులు కె కామేశ్వర రావు, సుబ్రమణ్యం,ఎమ్ లిఖిత,పి నీలిమా,నరహరి,నున్న శంకర్ నారాయణ,సరిపెళ్ళ సూర్యనారాయణ రాజు, చంద్ర మోహన్,శ్రీనివాస్ రాజు,పరిపాలన అధికారి సంఘమిత్ర,కార్యదర్శులు సత్యనారాయణ,దుర్గమ్మ, రామారావు,రాజబాబు,శ్రీనివాస్ పలు శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల ఆనందమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం**




**రామచంద్రపురం పెన్ పవర్, డిసెంబర్ 31:**
రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలన్నదే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం తెలిపారు. ప్రతి నెల ఒకటో తేదీన ఇవ్వాల్సిన పెన్షన్లను ఒకరోజు ముందుగానే పంపిణీ చేయడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొందని ఆయన పేర్కొన్నారు. బుధవారం రామచంద్రపురం పట్టణంలోని 15, 16 వార్డుల్లో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం కూటమి పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృద్ధులు, వితంతువులు, వికలాంగుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్లు అందజేశారు. ఒకరోజు ముందుగానే ఇంటి వద్దనే పెన్షన్ అందుకోవడంతో లబ్ధిదారులు భావోద్వేగానికి గురై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి నెల ఒకటో తేదీ ప్రజలకు పండుగలా మారిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ గౌరవంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇంటి వద్దకే పెన్షన్లు అందించే వ్యవస్థను ప్రభుత్వం స్థిరపరిచిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఉదయం నుంచే రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ పంపిణీ జరుగుతోందని తెలిపారు. పెన్షన్ పంపిణీ విధానంపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తు న్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ, మాజీ అధ్యక్షులు కడియాల రాఘవన్, ఎస్‌కెపీపీ ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, పట్టణ జనసేన అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, కంచుమర్తి బాబురావు, పసుపులేటి సత్తిబాబు, ఏసుదాసు, బరగటి రాంబాబు, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా సంక్షేమ వసతి గృహాలకు ఎల్ఈడీ ట్యూబ్ లైట్ల విరాళం

**జిల్లా కలెక్టర్‌కు లైట్లను అందజేసిన ఆర్అండ్‌బీ అధికారులు దంపతులు**




**కాకినాడ పెన్ పవర్, డిసెంబర్ 31:**
జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి మేరకు రోడ్లు భవనాల శాఖలో డీఈఈగా పనిచేస్తున్న బి. శ్రీనివాసరావు, ఏఈఈగా పనిచేస్తున్న డి. మహాలక్ష్మి దంపతులు ఔదార్యంతో ముందుకొచ్చి,ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సంక్షేమ వసతి గృహాల్లో వినియోగానికి అవసరమైన ఎల్‌ఈడీ ట్యూబ్ లైట్లను విరాళంగా అందజేశారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌కు రూ. 10,800 విలువైన 20 వాట్స్ సామర్థ్యం గల 120 ఎల్‌ఈడీ ట్యూబ్ లైట్లను వారు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారులు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం అభినంద నీయమని పేర్కొంటూ దాతలను ప్రశంసించారు. సంక్షేమ వసతి గృహాల్లో నివసిస్తున్న విద్యార్థులకు ఈ లైట్లు ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.

## పోలీసుల పనితీరు భేష్

**శివలింగం ధ్వంసం కేసులో నిందితుడి అరెస్టుపై హర్షం**

**పోలీసు అధికారులను సన్మానించిన కూటమి పార్టీ నాయకులు**



**రామచంద్రపురం పెన్ పవర్, డిసెంబర్ 31:**దక్షిణ కాశీగా పేరుగాంచిన ద్రాక్షారామ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ వెనుక ప్రాంగణంలో శివలింగాన్ని ధ్వంసం చేసిన ఘటనలో గంటల వ్యవధిలోనే నిందితుడిని అరెస్టు చేసి భక్తుల మనోభావాలను కాపాడిన పోలీసు యంత్రాంగం పనితీరు అభినంద నీయమని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం హర్షం వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం కూటమి పార్టీ నాయకులు, జనసేన రామచంద్రపురం ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్‌తో కలిసి డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన వాసంశెట్టి సత్యం, పోలీసు అధికారులు చూపిన చిత్తశుద్ధిని ప్రశంసించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్, సీఐ ఎం. వెంకటనారాయణ, ఎస్ఐ నాగేశ్వరరావు, ద్రాక్షారామం ఎస్ఐ ఎం. లక్ష్మణ్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బందిని దుస్సాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ, సున్నితమైన ఈ ఘటనను పోలీసులు అత్యంత సీరియస్‌గా తీసుకుని వేగంగా నిందితుడిని అరెస్టు చేయడం ప్రశంసనీయమన్నారు. ఈ చర్యతో పోలీసు యంత్రాంగంపై ప్రజలకు మరింత నమ్మకం పెరిగిందని పేర్కొన్నారు. హిందువులకు అత్యంత పవిత్రమైన ముక్కోటి ఏకాదశి రోజున శివలింగాన్ని ధ్వంసం చేయడం వల్ల భక్తులు,ధార్మిక సంఘాలు తీవ్ర మనోవేదనకు గురయ్యా రని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, నిందితుడికి కఠిన శిక్ష విధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు ఉండవల్లి శివ, కవల నానాజీ, అంకం శ్రీనివాస్, కంచుమర్తి బాబురావు, గొల్లపల్లి కృష్ణ, సలాది నాయుడు, చిల్లి నాగేశ్వరరావు, ఉడుముడి బుజ్జి, గున్నం వినోద్, పలువురు పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట మండలంలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ - తహసిల్దార్ ప్రకటన



కొత్తపేట, పెన్ పవర్, డిసెంబర్31రైతుల శ్రేయస్సు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు కొత్తపేట మండలంలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తహసిల్దార్ కార్యాలయం బుధవారం ప్రకటన విడుదల చేసింది. భూ పరిపాలనా శాఖ ప్రధాన కమిషనర్ సూచనలు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని ఎనిమిది గ్రామాల్లో 02 జనవరి 2026 నుంచి 09 ఫిబ్రవరి 2026 వరకు సంబంధిత గ్రామ సచివాలయాల్లో గ్రామ సభలు నిర్వహించి రైతులకు పాసు పుస్తకాలు అందజేస్తామని తెలిపారు. రైతులంతా గ్రామ సభల్లో పాల్గొని తమ పాసు పుస్తకాలు స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కూటమి ప్రభుత్వంలో జోరుగా సంక్షేమం - అభివృద్ధి

**ఒక రోజు ముందుగా పింఛన్లు పంపిణీ - ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**



**కాకినాడ పెన్ పవర్, డిసెంబర్ 31:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమ పథకాల అమలు,అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, అందుకే కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతోందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండ బాబు అన్నారు.బుధవారం కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్ మల్లయ్య అగ్రహారంలో కార్పొరేషన్ కమిషనర్ ఎన్.వి.పి. సత్యనారాయణ, శాసనమండలి సభ్యులు పేరా బత్తుల రాజశేఖర్, దువ్వారపు రామారావుతో కలిసి ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి, వారు పొందుతున్న ప్రభుత్వ పథకాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాల వల్ల ప్రతి కుటుంబం సంతోషంగా ఉందని తెలిపారు. గడిచిన 18 నెలల్లో ఒక్కరోజు కూడా ఆలస్యం లేకుండా పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, అవసరమైతే పేద కుటుంబాల్లో ఆనందం కోసం ఒక రోజు ముందుగానే పెన్షన్లు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంద న్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, విద్యార్థులకు 'తల్లికి వందనం' ద్వారా ఆర్థిక సహాయం, రైతులకు 'అన్నదాతా సుఖీభవ' నిధులు, మహిళలకు 'దీపం 2.0' ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకాలు వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఏడాదిన్నర కాలంలోనే పూర్తి చేసినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్, నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు,స్థానిక నాయకులు జొన్నాడ వెంకటరమణ, మైలపల్లి విద్యాసాగర్, కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ లీక్‌తో తీవ్ర గాయాలు చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 31:** ఆత్రేయపురం గ్రామం బులిపేటలో జరిగిన ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందింది. సోమవారం సాయంత్రం సమయంలో కాకిలేటి పాపమ్మ (68) ఇంట్లో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు గ్యాస్ లీక్ అయి మంటలు వ్యాపించాయి. ఈ ఘటనలో ఆమె తీవ్రంగా గాయపడింది.స్థానికులు వెంటనే స్పందించి పాపమ్మను చికిత్స నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటనపై ఆత్రేయపురం ఎస్ఐ ఎస్. రాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. గ్యాస్ లీక్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించామని, పూర్తి వివరాలపై విచారణ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

## శివలింగం ధ్వంసం బాధాకరం
## దోషులకు కఠిన శిక్షలు విధించాలి:పాలూరి



**కొత్తపేట, పెన్ పవర్, డిసెంబర్31:** పంచరామక్షేత్రమైన ద్రాక్షారామ మాణిక్యం సమేత భీమేశ్వర స్వామి ఆలయ కోనేటి వద్ద ముక్కోటి ఏకాదశి నాడు శివలింగం ధ్వంసం జరగడం అత్యంత బాధాకరమని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యానందం అన్నారు. ఉత్తర వైపున సప్త గోదావరి నది తీరంలోని పురాతన కపిలేశ్వర ఘట్టంలో జరిగిన ఈ ఘటన భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందన్నారు. ఇటీవల హిందూ దేవాలయాల్లో విగ్రహాల ధ్వంసం, హుండీల చోరీలు కొనసాగుతుండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. సీసీ ఫుటేజీల ఆధారంగా దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని, దేవాలయాల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# సమాచార శాఖలో సేవలు వృత్తిపరంగా ఎనలేని సంతృప్తినిచ్చాయి

**డిప్యూటీ డైరెక్టర్ డి. నాగార్జునకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు**



**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 31 :** సమాచార పౌర సంబంధశాఖలో వివిధ హోదాల్లో ప్రజలకు సమాచార సేవలు, మీడియాకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను చేరవేసే అవకాశం తనకు లభించడం అదృష్టమని,ఈ సేవలు వృత్తిపరంగా ఎనలేని సంతృప్తిని ఇచ్చాయని సమాచార పౌర సంబంధశాఖ విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ డి. నాగార్జున తెలిపారు.బుధవారం పదవీ విరమణ చేసిన డిప్యూటీ డైరెక్టర్ డి. నాగార్జునను స్థానిక రామారావు పేటలోని జడ్పీ కళ్యాణ మండపంలో సమాచార శాఖ సిబ్బంది,మీడియా ప్రతినిధులు,జిల్లా అధికారులు, బంధుమిత్రులు ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి కాకినాడ ఆర్డిఓ ఎస్.మల్లిబాబు, పశుసంవర్ధక శాఖ జేడీ కృష్ణారావు,డీఈఓ పిల్లి రమేష్, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ శోభారాణి, ఎల్డీఎం సీహెచ్ఎస్వి ప్రసాద్,తూనికల కొలతలు డీసీ జనార్ధనరావు,డ్వామా ఏపీడీ ఎం. భానుప్రకాష్ తదితర జిల్లా అధికారులు హాజరై,డి.నాగార్జున అందించిన సేవలనుకొనియాడారు.ఈ సందర్భంగా ఆర్డిఓ మల్లిబాబు మాట్లాడుతూ, సౌమ్యత, స్నేహశీలతలకు మారుపేరుగా నిలిచి,మీడియాకు,జిల్లా యంత్రాంగానికి డి.నాగార్జున తలలో నాలుకలా నిలిచి సమర్థవంతమైన సేవలు అందించా రన్నారు.తన అపార అనుభవం, అవగాహనలతో ఇకముందు కూడా సమాజ సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. మీడియా ప్రతినిధులు టి. మధుసూధనరావు,ఎస్. శివన్నారాయణ రెడ్డి,పీఎస్ఎం. కృష్ణంరాజు,బిఏఎన్ వర్మ, ఎంవి. శివరామకృష్ణ,బొడ్డు వెంకటరమణ తదితరులు ఆయన మీడియాకు అందించిన నిరుపమాన సేవలకు ధన్యవాదాలు తెలిపారు.తోటి అధికారులు,సిబ్బంది ఆయన విలువలు, నిబద్ధతలతో విధులను నిర్వహించి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు.ఈ సందర్భంగా డి. నాగార్జున మాట్లాడుతూ, తనకు ఘనంగా సత్కారం చేసిన సమాచారశాఖ అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు,జిల్లా అధికారులు,బంధుమిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.అందరి సహకారంతో సమాచార శాఖలోని బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగలిగానని అన్నారు. ప్రజలకు,మీడియాకు సన్నిహితంగా సేవలు అందించే అవకాశం తన ఉద్యోగ ప్రస్థానాన్ని మధుర జ్ఞాపకాలతో నింపిందని పేర్కొన్నారు.తనకు అండగా నిలిచిన జిల్లా కలెక్టర్,జిల్లా అధికారులు, సమాచార శాఖ ఉన్నతాధికారులు, సహచర సిబ్బంది, మీడియా మిత్రులందరికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో డీఐపిఆర్ఓ తూర్పుగోదావరి జిల్లా కె.లక్ష్మీనారా యణ,ఏఈఐఈ సి. బాబూరావు, డివిజనల్ పీఆర్ఓలు పి. రవి, ఎం.ఎల్. ఆచారి, ఏవీ సూపర్‌వైజర్లు శ్రీనివాస నెహ్రూ,జి.డి.రాజు,సీనియర్ అసిస్టెంట్ ఎస్.కె.బి.అహ్మద్, పీఆర్ఓ ఎస్. అజయ్, టైపిస్ట్ కె. భారతి, జూనియర్ అసిస్టెంట్ ఆర్.ఎస్. కుమార్, రికార్డు అసిస్టెంట్ టి. వెంకటేశ్వర రావు,ఫోటోగ్రాఫర్ సీహెచ్. నరేశ్ బాబు,వీడియోగ్రాఫర్ ఐ.నాగార్జున తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 2026లో నవోదయానికి శ్రీకారం

## రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు



**కాకినాడ పెన్ పవర్, డిసెంబర్ 31:** 2025 సంవత్సరంలో ప్రజల జీవితాల్లో ఉషోదయం లాంటి మార్పులు కనిపించాయని, 2026లో నవోదయానికి శ్రీకారం చుట్టబోతున్నామని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అన్నారు. సంక్షేమ పథకాల అమలుతో పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాకుండా, అభివృద్ధి పనుల్లో ప్రభుత్వం మరింత వేగం పెంచిందని పేర్కొన్నారు.2025లో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేసిందని తెలిపారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ,2026లో మరింత అభివృద్ధి,సంక్షేమం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 'సూపర్ సిక్స్' హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని సానా సతీష్ బాబు తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల వల్ల ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరు స్తోందన్నారు.గడిచిన 18 నెలల్లో ఒక్కరోజు కూడా ఆలస్యం కాకుండా పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, అవసరమైతే ఒకరోజు ముందుగానే అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,విద్యార్థులకు 'తల్లికి వందనం' ద్వారా ఆర్థిక సహాయం, రైతులకు 'అన్నదాతా సుఖీభవ' నిధులు, మహిళలకు 'దీపం 2.0' ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకాలు వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఏడాదిన్నర కాలంలోనే పూర్తి చేసినట్లు వివరించారు. భవిష్యత్తు లో కూడా ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# అనుమతులు లేకుండా జంక్షన్ వద్ద నిర్మాణం

## అధికారుల తూతూ మంత్ర తనిఖీలపై విమర్శలు



**రావులపాలెం, పెన్ పవర్ డిసెంబర్ 31 :** అధికారాన్ని అడ్డుపెట్టుకుని కుల రాజకీయాలు చేస్తున్నారని టీడీపీ నేత ఆకుల రామకృష్ణపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం గ్రామంలోని నడిబొడ్డులో ఉన్న నాలుగు రోడ్లు కూడలి వద్ద ఎలాంటి అధికార అనుమతులు లేకుండా ఇటుకలతో దిమ్మ నిర్మించి, అర్ధరాత్రి నిషిద్ధ సమయంలో శ్రీకృష్ణదేవరాయ ఫోటోను ఏర్పాటు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న కీలక జంక్షన్ వద్ద ఈ విధమైన నిర్మాణం ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే పోలీస్ అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారి సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించి, ఎలాంటి చర్యలు తీసుకోకుండా వెళ్లిపోయినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై రావులపాలెం స్థానిక నాయకులు, సామాజిక నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజా రహదారిపై అనుమతులు లేకుండా నిర్మించిన ఇటుకల దిమ్మను, ఫోటోను వెంటనే తొలగించాలని అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అగ్ని ప్రమాదానికి గురైన జగడం నాని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**కాట్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 31**
కాట్రేనికోన మండలం కాట్రేనికోన పంచాయతీ మొండిపోర గ్రామానికి చెందిన జగడం నానిబాబు తాటాకిళ్ళు ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిపోయి నిరాశ్రయులైన ఆ కుటుంబానికి కాట్రేనికోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులు,ఇతర ఉపాధ్యాయులు 22,300రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.అలాగే ఆ స్కూల్ లో చదివే నాని బాబు కుమార్తె కు కొత్త సైకిల్ ను కొని ఇచ్చారు. ఈ కార్యక్రమం లోప్రధాన ఉపాధ్యాయు రాలు రేకపల్లి అంబ, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ,ఎం. పేరి శెట్టి, కె. పల్లారావు, ఎన్. శ్రీను బాబు, ఎం. శ్రీరామ మూర్తి, కె. లక్ష్మణరావు, ఎం. ఎస్. ఎన్. రాజు, పి. జగన్నాధరావు, చింతా రాంబాబు, ఈ. పెద్ది రాజు, జె. శ్రీనివాసరావు, సాయిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ



**కాట్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 31:** నేడు నూతన సంవత్సరాన్నీ పురస్కరించుకుని ప్రభుత్వం ఒకరోజు ముందుగా పింఛన్లు పంపిణీనీ కూటమి నాయకులు, అధికారులు చేపట్టారు. పల్లంకుర్రులోనీ లైన్ పేటలో తెదేపా మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బడుగు పుల్లారావు, నీటి సంఘం అధ్యక్షుడు ఇసుక పట్ల వెంకటరమణ, కొత్త ఆదిఆంధ్ర పేటలో తెదేపా జిల్లా అధ్యక్షుడు కాశి శ్రీనివాస్రావు లబ్ధిదారులకు పింఛన్లు అందించారు.

## కొలతల ప్రకారం పనులు నిర్వహించాలి ఎంపీడీవో సత్య హరికృష్ణ రెడ్డి



**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 31:**
ఉపాధి కూలీలు అధికారులు ఇచ్చిన కొలతల ప్రకారం పనులు నిర్వహించాలని స్థానిక ఎంపీడీవో సత్య హరి కృష్ణారెడ్డి ఉపాధి కూలీలకు సూచించారు. మండల పరిధి తాళ్లూరు నల్లచెరువు లో నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు నిర్ణయించిన కొలతల ప్రకారం పనులు నిర్వహిస్తే కూలి రేట్లు ప్రభుత్వం ప్రకటించిన రేట్లు కూలీలకు వస్తాయని అన్నారు. కొలత ప్రకారం పనులు నిర్వహించడం ద్వారా త్వరితగతిన ఆ పనులు పూర్తి అవ్వడమే కాకుండా కొత్త పనులు ప్రారంభించడానికి అవకాశం ఉంటుందన్నారు. అధికారులు కూడా కూలీలకు కొలత ప్రకారం అప్పగించిన పనులు నిర్వహించడం ద్వారా రోజుకూలి ఎంత పడుతుంది అనేది అవగాహన కల్పించి పనులు చేసే విధంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఐ ఐ ఎన్ శ్రీనివాస్ ,ఏ పీ ఓ కష్టం రాజు, టి ఏ మోహన్ బాబు తదితరులు ఉన్నారు.

## మార్కెటింగ్ ఫీజు వసూలులో అంబాజీపేట ఏ.ఎం.సి. అగ్రస్థానం



**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 31**
2025-26 ఆర్థిక సంవత్సరానికి మార్కెట్ సెస్ వసూలు (మార్కెట్ ఫీజు) లో లక్ష్యానికి మించి ముందంజలో ఉందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్ తెలిపారు. అంబాజీపేట మార్కెట్ కమిటీ వార్షిక బడ్జెట్లో 382 లక్షలు లక్ష్యం కాగా ఇప్పటికే 367. 68 లక్షల వసూలు చేసి కోస్తా ఆంధ్రాలోనే అన్ని మార్కెట్ కమిటీలు కంటే ముందుందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి ఇంకా మూడు నెలలు ఉండగా సెస్ వసూలు పూర్తి చేయడంపై వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకులు సంతృప్తి వ్యక్తం చేశారని పేర్కొన్నారు. అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ అంచనాలకు మించి మార్కెట్ ఫీజు వసూలు చేయడానికి సహకరించిన ఉద్యోగులకు ,ఔట్సోర్సింగ్ సిబ్బందికి పాలకవర్గ సభ్యులకు చైర్మన్ శ్రీనివాస్ తోపాటు వైస్ చైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు (ఢిల్లీ ),కార్యదర్శి ఐ.రమేష్ అభినందనలు తెలిపారు .

## హిందూ సమ్మేళనానికి విస్తృత ప్రచారం గ్రామాల్లో కరపత్రాల పంపిణీతో భారీ జన సమీకరణకు పిలుపు



**కాజులూరు, పెన్ పవర్, డిసెంబర్ 31 :**కాజులూరు మండల పరిధిలో జరగనున్న హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలనే లక్ష్యంతో కాజులూరు, అం(డ్రంగి,శీల,మంజేరు ,అయితపూడి, తిప్పరాజుపాలెం ,చేదువాడ,తనుమళ్ళ గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు.గ్రామగ్రామాన కరపత్రాలు పంపిణీ చేస్తూ అధిక సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొనేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.ఈ ప్రచార కార్యక్రమాన్ని కాజులూరు గ్రామ పెద్దలు, హైందవ ధార్మిక ప్రచార ధర్మకర్త బండారు బూరయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా, కార్యదర్శులు సలాది వీరబాబు, బండారు సత్యనారాయణ చురుకుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి ఆత్మ, ప్రాణం హిందూ ధర్మమని పేర్కొన్నారు. హిందూ సంస్కృతి, హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యపరచి దేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో 1925లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్) ప్రారంభించబడిందని తెలిపారు. సంఘం వందేళ్ల నిరంతర సేవా ప్రయాణాన్ని స్మరించుకుంటూ, భవిష్యత్ సాధనా మార్గాన్ని దర్శించేందుకు నిర్వహిస్తున్న హిందూ సమ్మేళనాన్ని ప్రతి హిందూ బంధువు భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ హిందూ సమ్మేళనంలో ప్రధాన వక్తగా ఆర్.ఎస్.ఎస్ విభాగ్ సహసంపర్క ప్రముఖ్ అప్పాజీ పాల్గొననున్నారని తెలిపారు. ముఖ్య అతిథిగా సద్గురువర్యులు, కీని విద్యల పండితులు, సామాత్య విశారదు, వాస్తు జ్యోతన్య ఉడోమణి, సువర్ణ సింహ తలాట సన్మాన గ్రహీత, గురుబ్రహ్మ అవార్డు గ్రహీత, తెలంగాణ రాష్ట్ర నంది అవార్డు గ్రహీత శ్రీశ్రీశ్రీ నిర్భయానంద గురూజీ విచ్చేస్తారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన కమిటీ సభ్యులు పుణ్యమంతుల శివాజీ, కొండమూరి వినయ్, కోటిపల్లి వెంకట సూర్యనారాయణ, పెద్దిరెడ్డి రాంబాబు, చినకొండ తదితరులు పాల్గొనగా, అధిక సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బాధ్యతగల పౌరులుగా మెలగాలి : డా. అడ్డాల సత్యనారాయణ



**కాకినాడ,పెన్ పవర్, డిసెంబర్ 31:**నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం సేవనంతో కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు స్థానిక టీం ఆసుపత్రిలో డా. అడ్డాల సత్యనారాయణ, డా. ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ సత్య దంత వైద్యశాల అధినేత డా. అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ, రాబోయే నూతన సంవత్సరం వేడుకల్లో తమ ప్రాణ భద్రతతో పాటు కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అతిగా మద్యం సేవించడం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, బాధ్యతాయుతంగా వేడుకలను ఆస్వాదించాలని కోరారు. మీరు క్షేమంగా ఇంటికి చేరాలని తల్లిదండ్రులు, భార్యా పిల్లలు ఎదురుచూస్తుంటారని, కుటుంబానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా కుటుంబ జీవితాల్లో తీరని లోటును మిగిల్చవచ్చని హెచ్చరించారు. అలాగే కాకినాడ ఎస్పీ సూచించినట్టుగా చట్టాన్ని గౌరవిస్తూ ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.హృదయ సంబంధ వ్యాధుల నిపుణులు డా. ఆదినారాయణ మాట్లాడుతూ, మద్యం సేవించిన తర్వాత వాహనం నడపకూడదని స్పష్టం చేశారు. అవసరమైతే క్యాబ్ బుక్ చేసుకోవాలని లేదా మద్యం సేవించని స్నేహితుడి సహాయం తీసుకోవాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగా భారీ జరిమానాలు, జైలు శిక్ష పడే అవకాశం ఉందని, మద్యం మత్తులో వాహనం నడపడం మృత్యువుకు ఆహ్వానం పలకడమేనని హెచ్చరించారు. కుటుంబం కోసం సురక్షితంగా ఉండాలని కోరారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఒక్కరోజు ముందు భరోసా పెన్షన్లు పంపిణీ



**రౌతులపూడి పెన్ పవర్ డిసెంబర్ 31:** రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల కార్యక్రమం ఒక్కరోజు ముందే డిసెంబర్ 31 వ తేదీ బుధవారం వృద్ధులు , వికలాంగులు, వితంతు, ఒంటరిమహిళ పంపిణీ చేశారు.జనవరి 1వ తేదీ నూతన సంవత్సరం సందర్భంగా ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని రౌతులపూడి టిడిపి ఎంపీటీసీ బీజా రాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఆయన బుధవారం స్థానిక రౌతులపూడిలో తెల్లవారుజాము 6 గంటల నుండే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చంద్రబాబు పేదలకు ఆసరాగా ఒకటో తేదీన సెలవు వస్తే ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ చేపట్టి పేదలను ఆదుకుంటున్నారని అన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలోను లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 63.12 లక్షల మందికి పింఛన్లు ఇచ్చేందుకు రూ. 2,642 కోట్లరూపాయలను ప్రభుత్వం ప్రతి నెల విడుదల చేసి ప్రజా అవసరాలకు దోహదపడుతుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి ప్రసాద్ , ఇనుకోట్టి రమణ ,దడాల నల్లయ్య టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కొత్త ఊపు

**అభివృద్ధి - సంక్షేమం సమపాళ్లతో ప్రజారంజక పాలన**
**సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ : మంత్రి వాసంశెట్టి సుభాష్**



**రామచంద్రపురం, పెన్ పవర్, డిసెంబర్ 31 :**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే పాలనలో నూతన ఒరవడిని సృష్టిస్తూ కేవలం 18 నెలల్లోనే చారిత్రక విజయాలను సాధించిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం 'స్వర్ణాంధ్ర' దిశగా వేగంగా అడుగులు వేస్తోందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం సూపర్ హిట్గా అమలు చేసిందని మంత్రి వెల్లడించారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు అందించగా, 'దీపం%--%2' పథకం కింద 2 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా 3.25 కోట్ల మంది లబ్ధిపొందారని చెప్పారు. అలాగే ఎన్టీఆర్ భరోసా పథకం కింద రూ.50 వేల కోట్లకు పైగా పెన్షన్లు అందజేశామని గుర్తు చేశారు.కేవలం సంక్షేమానికే పరిమితం కాకుండా అభివృద్ధికి కూడా ప్రభుత్వం పెద్దపీట వేసిందని మంత్రివర్యులు సుభాష్ అన్నారు. సీఐఐ సమ్మిట్ ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకుని 16.13 లక్షల ఉద్యోగాలకు మార్గం సుగమమైందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు, 5,757 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేపట్టడం యువత పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెబుతూ 'అన్నదాత సుఖీభవ' పథకం కింద రూ.6,310 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ధాన్యం సేకరణకు సంబంధించిన చెల్లింపులు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేయడం చారిత్రక నిర్ణయమని అన్నారు. పోలవరం ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచడంతో పాటు హంద్రీనీవా కాలువ విస్తరణను 100 రోజుల్లో పూర్తి చేసినట్లు చెప్పారు.రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు 'ఈగల్ టాస్క్ ఫోర్స్' ఏర్పాటు చేయడంతో నేరాల రేటు గణనీయంగా తగ్గిందని మంత్రి తెలిపారు. రోడ్ల మరమ్మతులకు రూ.1,000 కోట్లు కేటాయించడంతో పాటు మరో రూ.3,000 కోట్లు రహదారుల నిర్మాణానికి వెచ్చించామని చెప్పారు. 'పల్లె పండుగ' కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో 4,000 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. ఈ ఏడాది మైనారిటీల సంక్షేమానికి రూ.3,670 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని 11.28 శాతం డబుల్ డిజిట్ గ్రోత్కు తీసుకువచ్చామని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, 2025లో సాధించిన ఈ 60 విజయాలు కేవలం ఆరంభం మాత్రమేనని మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు.భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రాన్ని ఉన్నత స్థానంలో నిలబెట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజల పక్షాన నిలిచి జనరంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు

## 2026కు గణిత చదరంతో స్వాగతం





| | | | |
|---|---|---|---|
| 512 | 499 | 510 | 505 |
| 509 | 506 | 511 | 500 |
| 503 | 508 | 501 | 514 |
| 502 | 513 | 504 | 507 |

**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 31:** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ క్యాషియర్ జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత తోటకూర గంగాధర్ కుమారుడు తోటకూర వి.ఎస్.ఎస్. సాయి వంశీ నూతన సంవత్సరం వేడుకులను పురస్కరించుకొని ఎటు కూడిన "2026"వచ్చే విధంగా గణిత చదరం రూపొందించి తన శుభాకాంక్షలు తెలియజేస్తూ..నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సాయి వంశి మాట్లాడుతూ తనకు ఇష్టమైన గణిత చదరం ద్వారానే క్రొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఈ2026లో ప్రజలందరికీ మేలు జరగాలని, విద్యార్థులు అందరూ మంచి ఉత్తీర్ణత సాధించాలనీ వంశీ తెలిపారు.

మాయ చదరం:
నిలువ వరుసల లోని అంకెల మొత్తం 2026
అడ్డువరుసలలోని అంకెల మొత్తం 2026
కర్ణాల మొత్తం 2026
ఇలా పలు విధాలుగా ఏ నాలుగు సంఖ్యలు కూడిన మొత్తం 2026 వచ్చే విధంగా రూపొందించి సాయి వంశీ స్వాగతం పలికారు.

## ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**అంబాజీపేట , పెన్ పవర్, డిసెంబర్ 31:** రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. జనవరి 1వ తేదీ నూతన సంవత్సరం సందర్భంగా డిసెంబర్ 31వ తేదీన ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీని ఏపీ ప్రభుత్వం చేపట్టిందని పి. గన్నవరం నియోజకవర్గ కో కన్వీనర్ దాసరి వీరవెంకట సత్యనారాయణ, నియోజకవర్గ అబ్జర్వర్ షేక్ సుభాన్ అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి బుధవారం పుల్లేటికుర్రు లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చంద్రబాబు పేదలకు ఆసరాగా ఒకటో తేదీన సెలవు వస్తే పింఛను దారులు ఇబ్బందులు పడకుండా పంపిణీ చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడాల ఫణి, దంతులూరు శ్రీను రాజు, దొమ్మేటి సురేష్, చిట్టూరి హరికృష్ణ, గుబ్బల నాగ వెంకటరమణ, మట్టపర్తి జలంధర్ కుమార్, కముజు కృష్ణ దూనబోయిన భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఒక రోజు ముందుగానే పెన్షన్ లు పంపిణీ చేయడం హర్షనీయం.

-సామజిక పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్



కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 31: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఒక రోజు ముందుగానే పెన్షన్ లు పంపిణీ చేయడం హర్షనీయమని జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు.ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో వృద్ధులు, వికలాంగులు, కార్మికులు, వితంతువులు, వ్యాధిగ్రస్తులకు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ చేతుల మీదుగా పెన్షన్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రేపు 2026 కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని లబ్ధిదారుల ఆనందం కోసం ఒకరోజు ముందుగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఆదేశాలు ప్రకారం కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం హర్షణీయమన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఎన్టీఆర్ భరోసా అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణ శేఖర్, ఎంపీటీసీ బండారు ప్రసాద్,వార్డ్ మెంబెర్స్, రేవూరి శ్రీను, మాదారపు వీరబాబు, కాయల మణికంత, పాలెం బాబీ,గుంటముక్కల చిన్న, కొలమూరు బుజ్జి,వంశీ పంచాయతీ సెక్రెటరీ, సచివాలయం స్టాఫ్ పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 31:** రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. జనవరి 1వ తేదీ నూతన సంవత్సరం సందర్భంగా డిసెంబర్ 31వ తేదీన ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీని ఏపీ ప్రభుత్వం చేపట్టిందని జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి బుధవారం జగ్గంపేటలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చంద్రబాబు పేదలకు ఆసరాగా ఒకటో తేదీన సెలవు వస్తే ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ చేపట్టి పేదలను అన్ని విధాల ఆదుకుంటున్నారని దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో 63.12 లక్షల మందికి పింఛన్లు ఇచ్చేందుకు రూ. 2,743 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, వేములకొండ జోగారావు, పీలా మహేష్, పంచాయతీ సెక్రెటరీ శివ, నలమాటి ఆనంద్, వెలిశెట్టి బుజ్జి, సాంబత్తుల చంద్రశేఖర్, బండారు నాని, కోడూరి రమేష్, హరి గోపాల్, పెయింటర్ శేఖర్, మోరు కుర్తి రాజు, కురుమళ్ళ శ్రీను, తోట అనిల్, ఈర్ల శీను తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల పాలిట దేవదూతగా మారిన మహారాణిపేట సీఐ దివాకర్ యాదవ్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 31 :**
కష్టం చెప్పుకోవడానికి పోలీస్ స్టేషన్కు వెళ్లిన ఓ నిరుపేద మహిళకు, ఆమె ఇద్దరు పిల్లలకు ఆశాజ్యోతి వెలిగించారు మహారాణిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ దివాకర్ యాదవ్. బాధితుల పరిస్థితి ని స్వయంగా తెలుసుకుని, మానవతా దృక్ప థంతో స్పందించిన ఆయన చేసిన సహాయం ప్రజల హృదయాలను గెలుచుకుంటోంది. మహా రాణిపేట దండుబజార్ ప్రాంతానికి చెందిన జైబూన్ అనే మహిళ 2007 సంవత్సరంలో బాషా అనే వ్యక్తితో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. అయితే పెళ్లి అయినప్పటి నుంచే భర్త వేధింపులు తట్టుకోలేక, చివరకు ఇద్దరు ఆడపి ల్లలతో పాటు తల్లి సహాయంతో జీవనం సాగి స్తోంది. కుటుంబ పోషణ భారమంతా ఆమెపై పడటంతో, ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ పెద్ద కుమార్తెను ఇంటర్మీడియట్ వరకు, చిన్న కుమా ర్తెను తొమ్మిదో తరగతి వరకు చదివించింది.

ఆర్థిక ఇబ్బందులు తీవ్రమవడంతో న్యాయం కోసం సోమవారం విశాఖపట్నం పోలీస్ కమిష నర్ను ఆశ్రయించింది. ఆమె గోడు విన్న సీపీ బాధితులను మహారాణిపేట సీఐ దివాకర్ యా దవ్కు పంపించారు. బాధిత కుటుంబ పరిస్థితి ని కళ్లారా చూసిన సీఐ దివాకర్ యాదవ్ వెంట నే స్పందించారు.ఇద్దరు బాలికల చదువుకు అవసరమైన పుస్తకాలు, ట్యూషన్ ఫీజులు అందించడమే కాకుండా, జైబూన్ తల్లికి చీరలు కొనిచ్చారు. ఇకపై పిల్లల చదువుకు అవసరమై న ఖర్చులను తానే చూసుకుంటానని భరోసా ఇచ్చారు. అలాగే జైబూన్ భర్తను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి, ఆమెకు జరిగిన అన్యాయంపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

సాధారణంగా పోలీస్ స్టేషన్లలో బాధితులతో దురుసుగా వ్యవహరిస్తారనే అభిప్రాయం ఉ న్నా, దానికి పూర్తి భిన్నంగా మానవతా విలు వలతో స్పందించిన మహారాణిపేట సీఐ దివాకర్ యాదవ్ను విశాఖ ప్రజలు హృదయపూర్వ కంగా అభినందిస్తున్నారు.

బాధితుల పాలిట పోలీస్ అంటే భరోసా, సహా యం అనే అర్థాన్ని మరోసారి నిరూపించారు సీఐ దివాకర్ యాదవ్.